# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 29 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 30 పేజీలు 08 వెల : 6/-


# స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ..

- రిజర్వేషన్ల కేటాయింపుపై నేతల్లో ఉత్కంఠ?
- రిజర్వేషన్లపై కేంద్రం.. రాష్ట్ర గవర్నర్ చట్టపరమైన స్పష్టత ఇవ్వకపోతే పాత పద్ధతుల్లోనే ఎన్నికలు జరిగేనా? వాయిదా పడేనా??

## ఎన్నికలు పాత పద్ధతిలోనా.. కామారెడ్డి బిసి డిక్లరేషన్ 42 శాతంతోనా?





(టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. కోర్టు అడ్డంకులు తొలగిపోవడంతో గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా 28న ప్రచురించబడునున్నది. తుది జాబితా సెప్టెంబర్ 2న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెలువరించనున్నది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సెప్టెంబర్ 30/2025 వరకు పూర్తి చేయాల్సి ఉన్నది. కాబట్టి ఎన్నికలు సెప్టెంబర్ మధ్యలో లేదా చివరి వారంలో నిర్వహించాల్సింది. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు బిసి రిజర్వేషన్ 34శాతం నిర్వహించబడి ఉండెను. 2018లో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం 50శాతం రిజర్వేషన్ల పరిమితి (సుప్రీంకోర్టు మార్గ దర్శకాలు) పాటించడానికి గాను బీసీ,ఎస్ సి,ఎస్ టి, కొటాలను కలిపి మొత్తం 50శాతం మించ కుండా ఎన్నికలకు వెళ్ళింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 2023లో అధికారులకు వచ్చింది. తన ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ కనుగుణంగా ప్రభుత్వం సమగ్ర కుల గ్రామ సర్వేను సమర్ధవంతంగా నిర్వహించింది. కుల ఘన సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీలు 56.36 శాతం జనాభా కలిగి ఉన్నట్లు, అందుకు గాను వారు 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అర్హులని ప్రణాళిక రూపొందించింది. ఎందుకు అనుగుణంగా గత మార్చి 18, 2025 న రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ బిసి, ఎస్సీ, ఎస్టి (ఉద్యోగ, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీటు రిజర్వేషన్ బిల్లును పాస్ చేసింది. ఇందులో బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 10 శాతం మేరా రిజర్వేషన్లను ఖరారు చేస్తు ప్రతిపాదించింది. కానీ సుప్రీంకోర్టు గతంలో విధించిన 50శాతం బిసి రిజర్వేషన్ల పరిమితిని అధిగమించడానికి కేంద్రం 10వ షెడ్యూలు కనుగుణంగా రిజర్వేషన్ల ను తేల్చాల్సిన అవసరం ఉంది. గత జూలై 10, 2025న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో బి సి లకు 42 శాతం కోటా ను నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని ఆమోదించిన విషయం తెలిసిందే. ఇందుకుగాను 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు ఈ మేరకు తయారుచేసిన ఆర్డినెన్స్ గవర్నర్ అహ్మదా కోసం పంపిన విషయం తెలిసిందే. ఈ ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం తెలపడంతో రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని న్యాయ నిపుణులు వారి అభిప్రాయాలను తెలిపిన విషయం తెలిసిందే. అయితే దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు బిసి రిజర్వేషన్లు 50శాతం పరిమితిని (ఇంద్ర సహని 1992 కేసులో) బీసీ రిజర్వేషన్లను అధిగ మించడం చట్ట విరుద్ధమని తీర్పును డెలివరిస్తూ గతంలో బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో ఇలాంటి రిజర్వేషన్ల పెంపు లను కోర్టు

మిగతా 2లో..



## మూసీకి పోటెత్తిన వరద.. జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు వరద కొనసాగుతున్నది. ఎగువ నుంచి వరద వస్తుండటంతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిండుకుండల్లా మారాయి. ఈ నేపథ్యంలో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్‌లో 8 గేట్లు, హిమాయత్ సాగర్‌లో 3 గేట్లు ఎత్తి మూసీలోకి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ నదికి వరద పోటెత్తింది. పురానాపూల్, చాదర్‌ఘాట్ వద్ద మూసీ నిండుగా ప్రవహిస్తున్నది. చాదర్‌ఘాట్ లోలెవల్ బ్రిడ్జిని తాకుతూ వరద వెళ్తున్నది. మరోసారి ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహిస్తున్నది. కాగా, ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 900 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ఎనిమిది గేట్లు ఎత్తి 4,096 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు. ప్రస్తుతం 1789.45 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా హిమాయత్‌సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో 3 గేట్లు ఎత్తి 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు. కాగా, ప్రస్తుతం 1762 అడుగులు నీటిమట్టం ఉన్నది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి అధికారులు హెచ్చరించారు.

# రేవంత్ గెటప్‌లో వినాయకుడి విగ్రహం

- ఆగాపురాలో ఏర్పాటు.. రాజాసింగ్ ఫిర్యాదు
- పలు ఠాణాల్లో బీజేపీ నేతల ఫిర్యాదులు
- మనోభావాలు దెబ్బతీయొద్దు.. నిర్వాహకులతో డీసీపీ
- ఆ విగ్రహం తొలగించి మరొకటి ప్రతిష్ఠ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గోషామహల్ నియోజకవర్గం ఆగాపురాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెటప్‌లో వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ నేతృత్వంలో ఈ విగ్రహం ఏర్పాటు చేశారు. సౌత్ వెస్ట్ డీసీపీ జీ చంద్రమోహన్ ఆ మండపాన్ని సందర్శించి భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని సాయికుమార్‌కు సూచించారు. పోలీసుల ఆదేశాలతో ఆ విగ్రహాన్ని తొలగించి మరొకటి ప్రతిష్ఠించారు. ఈ ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముందుగా ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లలో సాయికుమార్‌పై బీజేపీ నాయకులు ఫిర్యాదులు అందజేశారు.



# శాశ్వత ప్రాతిపదికన హైలెవల్ బ్రిడ్జిలు

- సహాయక చర్యలు ముమ్మరం చేయండి.. యంత్రాంగం తీరు బేష్
- మెదక్ జిల్లా వరద ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లాలోని హవేళీఘన్‌పూర్ మండలంలో జరిగిన వరద నష్టాన్ని గురువారం సాయంత్రం ఆయన ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్ ల్యాండ్ అయిన తర్వాత కలెక్టరేట్‌కు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు, ఎమ్మెల్యేలతో వరదలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పంట నష్టం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వరద నష్టాల అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవల్ బ్రిడ్జిలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో వర్షాలు, వరదల వల్ల వాటిల్లిన నష్టానికి సంబంధించిన ఫొటోలతో కూడిన ఎగ్జిబిషన్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఏరియల్ వ్యూ ద్వారా వరదల్ని పరిశీలించిన సీఎం.. ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా నష్టాన్ని స్వయంగా చూశారు. జిల్లాల్లో యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్‌ప్లే చేస్తున్నామని రైతులకు రాబోయే పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని, నానో యూరియాపై రైతులకు అవగహన కల్పించాలని అన్నారు. సీఎం పర్యటనలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతారావు, కలెక్టర

## సిఎస్ పదవీకాలం 7 నెలలు పొడిగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ సిఎస్ రామకృష్ణారావు సర్వీసు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31న రామకృష్ణా రావు పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆయన సర్వీసు పొడిగించాలని డివోపిటిని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీంతో మరో 7 నెలలు సర్వీసు పొడి గిస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. మార్చి వరకు రామకృష్ణారావు తెలంగాణ సిఎస్‌గా కొనసాగనున్నారు.



## సెప్టెంబర్ ఒకటి నుంచి రేషన్ షాప్‌ల బంద్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ సప్లై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

## వరద ప్రాంతాలలో పర్యటించిన మంత్రి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డిలోని జి ఆర్ కాలనీలో వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ పర్యటించారు. గత రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షం కారణంగా కామారెడ్డి అంతా అతలాకుతలం అయింది. విషయం తెలుసుకుని కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ శెట్కార్ కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా రహదారులు కోతకు గురైన పరిస్థితులను, లోతట్టు గ్రామాల్లో ముంపు ముప్పును మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ స్వయంగా ముందు ప్రాంతాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు . స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం తరపున సహాయక చర్యలు చేపడతామన్నారు.

## వైభవంగా గణేష్ ఉత్సవాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వినాయక చవితి సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం వినాయకుని ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. గణేష్ మహరాజ్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో,తహసీల్దార్ విట్ఠల్,ఏసీపీ శ్రీనివాస్,సీఐ వెంకటనారాయణ,వీడిసి ఛైర్మన్ గంగాధర్ రావు,కమిటీ అధ్యక్షులు మాసూల్ శ్రీను,కమిటీ సభ్యులు,భక్తులు తదితరులన్నారు.

## రెడ్ క్రాస్ సహాయక చర్యలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



భారివర్షం కారణంగా బోధన్ నర్సాపూర్ లోని ఇండ్లలో వర్షపు నీరు ప్రవేశించడంతో మున్సిపల్ యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది.నర్సాపూర్ లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను రక్షించేందుకు రెడ్ క్రాస్ సొసైటీ,లయన్స్ క్లబ్ ప్రతినిధులు ముందుకొచ్చారు.వర్షం ఇళ్ల లో కురువకుండా ఉండేదుకు టార్పాలిన్ పట్టాలను కప్పారు.బోధన్ పట్టణ పరిస్థితులపై మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ పర్యవేక్షస్తున్నారు.రెడ్ క్రాస్ సొసైటీ బోధన్ డివిజన్ ప్రెసిడెంట్ బసవేశ్వర్ రావు మాట్లాడుతూ.. నర్సాపూర్ ప్రాంత ప్రజలు అతి భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యలకు పది సంవత్సరాలు పనిచేసే తైవాన్ పట్టాలు పంపిణీ చేశామన్నారు.. ఈ కార్యక్రమంలో బోధన్ మండల రెడ్ క్రాస్ అధ్యక్షులు కొడాలి కిషోర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్,బోధన్ లయన్స్ అధ్యక్షులు నాగేశ్వరరావు, స్థానికులు సాయికృష్ణ ,నర్సాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



భారీ వర్షాలతో చెరువులు కుంటలు నీటితో నిండిపోయాయి. చెరువుల శిఖం నీటి తో నిండి పై భాగం లోని పంట పొలాలను ముంచేత్తాయి. బోధన్ మండలం లోని ఆమ్ద పూర్, సంగం, గోవూర్ శివారులో నీటి ఉధృతికి పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. బోధన్ పట్టణానికి తాగు సాగు నీరు అందించే బెల్లాల్ చెరువు నీటి మట్టం పెరిగి పైన ఉన్న పంట పొలాలను ముంచేత్తాయి. బీజేపీ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ సమాచారం ఇవ్వడంతో నీటి పారుదల శాఖ ఇంజనీర్ శ్రీనివాస్ పంట పొలాలలోని నీటిని పరిశీలించారు.మండలం లోని చెరువులు పూర్తి స్థాయి నీటితో నిండిపోయాయి.పంట పొలాలలో నుండి నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాగుల్లో పోటాపోటీగా చేపల వేట...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు,వంకలకు జలకళ సంతరించుకుంది.దీంతో చేపల వేట ఊపందుకుంది..భారీ వర్షాలతో వస్తున్న వరదలతో పెద్ద ఎత్తున చేపలు జాలర్ల వలలో చిక్కుతున్నాయి.బోధన్-నిజామాబాదు ప్రధాన రహదారిపై ఎడపల్లి మండల కేంద్రం శివారులోని నీళ్ల మడుగులో చేపలు పట్టేందుకు మత్స్యకారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి చేపలు పడుతూ.. క్రయ విక్రయాలు జరుపుతున్నారు.చెరువు మత్తడి దూకుతున్న ప్రాంతంతో పాటు వాగుల్లో చేపలు పట్టేందుకు వచ్చిన జాలర్లతోపాటు చూసేందుకు వచ్చిన ప్రజలతో సందడి వాతావరణం నెలకొంది. చేపలు అధికంగా లభ్యమవుతున్నాయని వాటిని పట్టుకొని విక్రయిస్తున్నామని పలువురు గ్రామస్తులు తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ..

(మొదటి పేజీ తరువాయి)..




నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన కులగణన, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ వంటి వాటికి కేంద్రంలోని హత్య జంట పార్టీ ప్రభుత్వం అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ను కూడా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, భారతదేశ రాష్ట్రపతి అనుమతులు అవసరం అని రాజకీయ విశ్లేషకులు వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ నేపథ్యంలో తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2 కల్లా ప్రకటించను న్నది. బీసీ కోటాలో స్పష్టత రాకపోతే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తే చట్టపరమైన సవాళ్లకు తోపాటు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకు లు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో భారతీయ జనతా పార్టీ, బిఆర్ఎస్‌లో ప్రజల్లో ఎక్స్ ప్లాంట్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.


### ఓటర్ల జాబితా :

ఈ ఎస్ఐ ఆర్ సెక్షన్ 21 ఆర్.పి యాక్ట్ 1950 అనుగుణంగానే తుది ఓట్ల జాబితా వెల్లడవుతుంది. తెలంగాణ స్థానిక ఎన్నికలకు ఓటర్ల జాబితా రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ ఫ్యాక్ట్ 1950,ఆర్ పి యాక్ట్ సెక్షన్ 21 (ఇక్కడ ఎస్ఐఆర్) అనేది సెక్షన్ 21 సంక్షిప్తంగా, అనుగుణంగానే వెల్లడవుతుంది. ఆర్ పి యాక్ట్ 1950, సెక్షన్ 21 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ ను ప్రచురింప చేస్తుంది. ఓటర్ల నుండి క్లేమ్స్, అభ్యంతరాలను ఈనెల 28 నుండి సెప్టెంబర్ 2 వరకు తీసుకొని వాటిని పరిశీలించి పరిగణాల్లో తీసుకున్న తర్వాతనే తుది ఓటర్ల జాబితాను ప్రకటించాల్సి ఉంటుంది. ఇది ఫోటో ఎలక్ట్రోరల్ రోల్స్ (ఎఫ్ఈఆర్) రూపంలో ఉంటుంది. ఇందులో ఓటర్ వివరాలు ఫోటోలు పోలింగ్ స్టేషన్ల వివరాలు ఆర్ పి యాక్ట్ సెక్షన్. 21,22 ప్రకారం పొందుపరిచి ఉంటాయి. పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 9,153 అనుసరించి ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల కోటా ప్రకటనలో స్పష్టత లేకపోతే తుది జాబితా తర్వాత సీట్ల డ్రా లో ఆలస్యం అయ్యే అవకాశం మెండుగా ఉందని రాజకీయ విశ్లేషకులు వివరిస్తున్నారు. ఏది ఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన పొలిటికల్ మేనేజ్మెంట్ స్ట్రాటజీయా.. లేక గ్రామాలలో, పట్టణాలలో క్యాడర్ మొదలైజేషన్ పెంచుకునేందుకు లేక ప్రజాస్వామ్యానికి నిజమైన లాభం, హడావిడి ఎన్నికల కన్నా నిజమైన ఎన్నికల నిర్వహించడమే ప్రజా ప్రభుత్వం గొప్పదనే భావాన్ని హోటల్లో కల్పించడమే ముఖ్యమని రాజకీయ సేఫలాజిస్టులో అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలు ఎన్నికల వాతావరణాన్ని సృష్టించేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లపై ప్రభుత్వం లీగల్ క్లారిటీ లేకుండా ముందుకెళుతుందని ప్రజల భావిస్తే రాంగ్ మెసేజ్ ప్రజల్లో పోకుండా కాంగ్రెస్ అధినాయకత్వం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- సీ.పీ సాయి చైతన్యతో కలిసి వరద ఉధృతిపై సమీక్ష
- ముంపు ప్రాంతాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రానున్న 48 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఉదయం నుంచి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడెక్కడ చెరువులు, కుంటలు, వాగులు తెగిపోయాయి, ముంపునకు గురైన నివాస ప్రాంతాలు, దెబ్బతిన్న రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్ఫార్మర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న గ్రామాలు, తండాల ప్రజలను హుటాహుటిన పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలను కూడా మైకుల ద్వారా అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన గ్రామాలలో తక్షణమే విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. రానున్న 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరులకు విప్లవ నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కరెంట్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరం 28న జరిగిన విద్యుత్ పోరాటంలో అప్పటి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పోలీసుల చేత జరిగిన జరిపిన కాల్పుల్లో రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిల ప్రాణాలను కోల్పోయారని, విద్యుత్ పోరాట అమరవీరులను స్మరిస్తూ వారి చిత్రపటానికి సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ముందుగా వారి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సుధాకర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మల్లికార్జున్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటకరించి మూడు ముక్కలు చేయడంతో పాటు కరెంట్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రోజులకు పైగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని ఆనాటి నుంచి విద్యుత్ చార్జీల పెంపుదలకు ప్రభుత్వాలు వెనకడుగు వేయడం జరిగిందని, ఆ పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించి జరిగిందని కానీ నేటి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాలను కేంద్రీకృతం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ప్రైవేటీకరించాలని చూస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం జరిగిందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాల్లోకి రాకుండా ద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని అందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై. ఓమయ్య, రఘురాం, సిపిఎం కార్యదర్శివర్గ సభ్యురాలు నూర్జహాన్, నగర కమిటీ సభ్యులు కటారి రాములు, అనిత రాజు, న్యూడెమోక్రసీ నాయకులు శివకుమార్, మాస్ లైన్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ

- సహాయక చర్యల పర్యవేక్షణ
- యుద్ధ ప్రాతిపదికన సదుపాయాల పునరుద్ధరణ
- అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పీ. సాయి చైతన్య గురువారం సందర్శించారు. వరద నీటి ఉధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడి గ్రామంతో పాటు నడిమి తండా, బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలకు ఆదేశించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాలు, తెగిపోయిన రోడ్లు, కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి వరద ఉధృతి తీవ్రతను అంచనా వేశారు. ఇళ్లలోకి వచ్చి చేరిన వరద జలాలతో వాటిల్లిన నష్టం గురించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన ఒన్నాజిపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ భరోసా కల్పించారు. వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, రక్షిత మంచి నీరు అందుబాటులో ఉంచామని అన్నారు. కాగా, విద్యుత్, తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మళ్లీ వరద వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా, ప్రజలకు సహాయక చర్యలు అందించేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని ఎస్.డీ.ఆర్.ఎఫ్. బృందాలకు, పోలీసులకు సూచించారు. కాగా, వాడి గ్రామాన్ని సందర్శించడానికి ముందు, రామడుగు, లోలం గ్రామాల వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద నీటిని కలెక్టర్, సీపీ లు పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఈ మార్గాల మీదుగా రాకపోకలను నిలిపి వేయించారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
29-08-2025


# ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో ప్రజల ప్రాణాలను కాపాడాలి

**హెలికాప్టర్ ద్వారా వరద బాధితులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి**

**భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించాలని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిజామాబాద్ జిల్లాలో 44 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైందని, ఇది చాలా ఆందోళన కలిగించే విషయం అని ఆయన అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజంపేటలోని గిరిజనులు, నిజాంసాగర్‌లోని బొగ్గు గూడిసె లో కూలీలు వరదల్లో చిక్కుకున్నారని తెలిపారు. వారిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే హెలికాప్టర్‌ను పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు జాగ్రత్తగా వాతావరణ పరిస్థితులను అంచనా వేసి అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేవారని ఆయన గుర్తు చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని గూండ్లచెరువు, కుద్వాన్‌పూర్ చెరువులు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వంతెనలు కూడా తెగిపోయాయని జీవన్ రెడ్డి తెలిపారు. ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు, చెరువులు, ప్రాజెక్టుల వద్దకు వెళ్లవద్దని ఆయన సూచించారు. రాత్రి వేళల్లో రోడ్లపై ప్రయాణించడం మానుకోవాలని, నిన్న కామారెడ్డి సమీపంలో 12 గంటల పాటు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. ఇందల్వాయి రోడ్డుతో పాటు నాగ్‌పూర్ - హైదరాబాద్ జాతీయ రహదారిపై కూడా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. పరిస్థితిని సమీక్షించి ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లను ఆయన కోరారు. పెర్కిట్, చేపూర్ వంటి చెరువులను కూడా పర్యవేక్షించాలని వీడీసీ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఆర్మూర్ డీఎస్పీ, ఏసీపీ, సీఐలతో సహా పోలీసు యంత్రాంగం రోడ్లపై పర్యవేక్షణ చేసి ప్రజలకు రక్షణగా నిలవాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ప్రజలకు తగిన సహాయక చర్యలు అందించాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని, అవసరమైతే సహాయం కోసం తక్షణమే అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం స్థానిక గాంధీ చౌక్ లో గల గిరీష్ గార్మెంట్స్ వద్ద ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్ అధ్యక్షతన భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. గత దశాబ్దల నుంచి ఈ వినాయక ప్రతిమల అందజేత కార్యక్రమం క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని, రానున్న తరానికి సస్యశ్యామలమైన వ్యవస్థను అందించడం ప్రస్తుత పౌరుని బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జుగల్ జాజు, కార్యనిర్వాణ అధికారి వీరేంద్ర పర్మర్ ధన్పాల్ శ్రీనివాస్, వై. వి. రామ్మోహన్రావు, జుగల్ సోనీ, వి. శ్రీనివాస్ రావు, ఇందుర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యూ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

**పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

మంచిర్యాల జిల్లాలో కేంద్రంలో ఈనెల 30, 31 తేదీలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (ఈ దేశంలో శాస్త్రీయ విద్య, కామన్ స్కూల్ విద్యా విధానం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 50 సంవత్సరాలుగా పోరాడుతుందని, దేశ విద్యారంగంలో కార్పొరేట్ సంస్కరణలను, విద్యా వ్యతిరేక విధానాలను నూతన జాతీయ విద్య విధానం 2020లో పొందుపరుస్తూ తీసుకువచ్చారని, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేస్తుందని, ప్రభుత్వ స్కూల్స్ నుంచి యూనివర్సిటీల వరకు రాష్ట్ర బడ్జెట్ లో సరిపడ నిధులు కేటాయించలేక పోవటం వలన అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సామాజిక సైద్ధాంతిక రాజకీయ చైతన్యాన్ని అందించేందుకు మరియు విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొనుటకు ఈనెల 30, 31 తేదీల్లో మంచిర్యాలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రాజేశ్వర్ కోరారు.

## ముందస్తు చర్యలు తీసుకోవాలి..



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

భారీ వర్షాలు నేపథ్యంలో ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు ముందస్తు సౌకర్యాలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు కోరింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నవీపేట్ మండల కేంద్రంలోని వసతి గృహాలను భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా నాయకులు రెహాన్ మాట్లాడుతూ.., భారీ వర్షం రెండు రోజుల నుంచి కురుస్తున్న సందర్భంగా విద్యార్థులకు కావలసిన దుప్పట్లు, జ్వరాలు రాకుండా ముందస్తు సేవలు చేపట్టాలని జిల్లా అధికారులను కోరారు. హాస్టల్ భవనంలో నుంచి నీరు కారడం, పెచ్చులూడడం జరుగు తున్నాయని, ఇతర భవనాలకు విద్యార్థులను పంపించే ప్రయత్నం చేయాల్సిందిగా జిల్లా అధికా రులను కోరారు. ప్రతిపూట వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## డిఇఓ అశోక్ చేతుల మీదుగా 'మన పాఠశాల - మన ఆత్మగౌరవం' పోస్టర్ల ఆవిష్కరణ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అఖిలభారత రాష్ట్రీయ శైక్షిక్ మహా మహాసంఘ్, తపస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా "మన పాఠశాల - మన ఆత్మగౌరవం" కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. విద్యార్థులలో ఉన్నతమైన విలువలను పెంపొందించడానికి, దేశం పట్ల భక్తిని పాఠశాల ఆస్తులను తమ సొంత ఆస్తులుగా భావించి వారిలో విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి సెప్టెంబర్ 1న దేశవ్యాప్తంగా 15 లక్షల పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుగా నమోదు అవుతుందని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇందూరు జిల్లాలో 700 పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి జిల్లా శాఖ సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం పోస్టర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు బద్రీనాథ్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి నరసయ్య, జక్రాన్ పల్లి అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు జిల్లా క్రీడా కారులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

జాతీయస్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సూపర్ వినోద్ తెలిపారు. ఇటీవల అదిలాబాద్ జిల్లాలో జరిగిన సీనియర్ మహిళల పురుషుల బేస్ బాల్ టోర్నమెంట్ లో బాలికల జట్టు విజయానికి ముందుండి నడిపించిన సౌమ్యారాణి (ఆర్మూర్ టీఎస్ డబుల్ ఆర్ ఎస్ డిగ్రీ కళాశాల), శృతి (జీజీ కాలేజ్ నిజామాబాద్), అనూష, శరణ్య (టీఎస్ డబుల్ ఆర్ ఎస్ సుద్దపల్లి), పురుషుల విభాగంలో సాయికుమార్ (జి జి కాలేజ్) ఈ క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 31 వరకు మహారాష్ట్ర అమరావతిలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలంగాణా రాష్ట్ర బేస్ బల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్వేతా మేడం తెలిపారన్నారు. ఈ క్రీడాకారులను జిల్లా అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, జిల్లా సెక్రటరీ సొప్పరి వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శులు మరకంటి గంగామోహన్, జిల్లా సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ నరేష్, మౌనిక, పీఈటీలుఅభినందించారు.

## హంగార్గ గ్రామంలోకి చేరిన శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్..

- కండ్గావ్ బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తున్న వరద నీరు..
- అంతర్ రాష్ట్ర రాకపోకలు బంద్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- పరివాహ ప్రాంతాలలో పర్యటిస్తున్న తహసిల్దార్..





**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ నియోజకవర్గం నుంచి ప్రవహించే మంజీరా నది ఉధృతి పెరగటంతో పరిసర గ్రామ ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు మహారాష్ట్రకు వెళ్లే వంతెన పైనుండి ప్రవహిస్తున్నాయి. శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ రావడంతో బోధన్ మండలం హంగార్గ గ్రామ ప్రజలు తీసుకోవలిసిన జాగ్రత్తలను తహసీల్దార్ విట్టల్ వివరించారు.గ్రామంలోకి నీరు రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.పంట పొలాలు పూర్తిగా నీట మునిగి పోయాయి. మంజీరా నది పై తెలంగాణ మహారాష్ట్ర గ్రామాలను కలుపుతూ ఖండ్ గాం వద్ద ఉన్న అంతర్ రాష్ట్ర వంతెన పై రాకపోకలు నిలిపి వేశారు.లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కూలిపోయే దశలో ఉన్న ఇళ్లలో ఉండేవారు వర్షాలు తగ్గేవరకు పునరావాస కేంద్రంలో ఉండాలని సూచించారు.

# నష్టపరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలి

**బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి సౌకర్యాలు అందించాలి**

**వినాయక చవితి సెలవు దినమైనప్పటికీ అధికారులు బాధ్యతతో పనిచేశారు**

**ప్రాణ నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండండి**

**కలెక్టర్, సీపీలకు ఫోన్ లో మాట్లాడిన ఎంపి అరవింద్ ధర్మపురి**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆరా తీశారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్, సీపీ లతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్ష ప్రభావం తీవ్రంగా ఉన్నదని, చాలా గ్రామాలు నీట మునిగిపోయిన విషయాలను ఆయన కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకెళ్లారు. వినాయక చవితి పండుగ సెలవు దినమైనప్పటికీ అధికారులు బాధ్యతతో పనిచేశారని, రానున్న రెండు రోజులు జిల్లాకు రెడ్ అలెర్ట్ ఉన్నందున ఇదే స్ఫూర్తితో బాధ్యతలు నిర్వహించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద బాధితులను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి కనీస సౌకర్యాలు అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే అధికారులు ఆస్తి, పంట నష్టం పై నివేదిక అందజేసి నష్టపరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని కోరారు. నష్టపరిహారంపై తాను కూడా ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని, విపత్తు నిర్వహణపై హోం శాఖకు సైతం నివేదిస్తానన్నారు. మరోవైపు ప్రజలకు కూడా ఎంపీ అర్వింద్ కీలక సూచనలు చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తినందున పరివాహక ప్రాంత ప్రజలు, పశువుల కాపరులు గోదావరి పరిసర ప్రాంతాలకి వెళ్లకుండా ఉండాలని కోరారు. వినాయక చవితి దృష్ట్యా మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ఎడపల్లి మండలంలో భారీ వర్షాలు.. నిండుకుండలా చెరువులు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**





బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎడపల్లి మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో మండలంలోని చెరువులన్నీ నిండుకుండలా మారాయి. మండలంలో 64 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ దత్తాత్రి తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా పాత, కూలే దశలో ఉన్న ఇళ్లలోని వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వర్షాల వల్ల ఇప్పటికే మంగళ్పహాడ్ గ్రామంలో ఒక ఇల్లు, ఎడపల్లిలో రెండు, వడ్డేపల్లిలో ఒక ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, వారిని రెవెన్యూ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని,నీటి ప్రవాహాలు ఎక్కువగా ఉన్న చోట్ల జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ సూచించారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు సైతం నీటి ప్రవాహం ఉన్న వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. వర్షాల వల్ల ఏవైనా సమస్యలు ఎదురైతే రెవెన్యూ అధికారులు లేదా సిబ్బందిని సంప్రదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అలీసాగర్ రిజర్వాయర్ మూడు గేట్లు ఎత్తివేత

**పొంగి పొర్లుతున్న వరద నీరు...**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి భారీగా వరదనీరు వచ్చిచేరడంతో అలీసాగర్ రిజర్వాయర్ గేట్లను ఎత్తివేశారు.రిజర్వాయర్‌లోకి 1500క్యూసెక్కుల నీటి ఇన్ ఫ్లో పెరగడంతో అధికారులు అప్రమత్తమై మొదట ఒక గేటు,ఆ తర్వాత మరో రెండు గేట్లను ఎత్తివేసి 1400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఈ విడుదలైన నీరు గోదావరి నదిలోకి వెళ్తుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ...వరద నీటి ఇన్ ఫ్లో తగ్గేంత వరకు గేట్లు తెరిచే ఉంటాయని,ఆ తరువాత వాటిని మూసివేస్తామని చెప్పారు.అయితే,గేట్లు ఎత్తివేయడంతో వాగుల ద్వారా వెళ్తున్న వరద నీరు చుట్టుపక్కల పొలాలను ముంచెత్తింది. రైతులు తమ పంటపొలాల్లోకి నీరు చేరిందని ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారు.



TIMES OF VARTHA (29-08-2025)_times of varha main (13-2).qxd 8/29/2025 10:41 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
29-08-2025


# భారీ వర్షాల దృష్ట్యా ప్రజల రక్షణ దిశగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో వరద ఉధృతిని ఎంపిడిసిఎల్ ఎస్ఈ తో కలిసి పరిశీలించి, మాత శిశు ఆసుపత్రిని సందర్శించి, ఆర్ఎంఒలు భీష్మ, శ్రీధర్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి లతో కలిసి గర్భిణులు, పిల్లల సంరక్షణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు గోదావరి నదిలో ఉధృతంగా ప్రవహిస్తుందని తెలిపారు. పైన కురిసిన వర్షాల కారణంగా ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు నుండి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి ఇన్ ఫ్లో పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నదీ తీరం సమీపంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి నుండి గర్భిణులు, పిల్లలను ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి, వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రికవర్ అయిన వారిని వారి అభిప్రాయం మేరకు డిశ్చార్జ్ చేయడం, వేరే ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని, ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. 3, 4 రోజులలో వర్షం లేకపోతే నీరు తగ్గిపోతుందని, ప్రతి సంవత్సరం ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాత శిశు ఆసుపత్రిలో 139 మంది గర్భిణీలు, పసిపిల్లలు వైద్య సేవలు పొందుతున్నారన్నారు. జిల్లాలోని జన్నారం, దండేపల్లి, భీమిని, తాండూర్, కోటపల్లి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయిందని, ఆయా మండలాలలో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## గణనాథునికి ఘనంగా పూజలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**




సర్వ విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి వినాయక చవితి సందర్భంగా బుధవారం కాలనీలలోని మండపాల్లో,ఇండ్లలో కొలువుదీరాడు.ఈమేరకు తమ తమ ఇండ్లలో, కాలనీ మండపాల్లో ప్రతిష్టించిన గణనాథునికి మహిళలు, పిల్లలు ఘనంగా పూజలు నిర్వహించారు.9రోజుల పాటు పూజలుఅందుకోనున్న వినాయకుడికి మొదటి రోజు ఉండ్రాళ్ళు,పండ్లు, పంచభక్ష పరమాన్నాలతో నైవేద్యాలను సమర్పించారు.ఉదయం నుంచే ప్రజలు తమ ఇండ్లలో గణపతి విగ్రహాలను ప్రతిష్టించారు.ఎడపల్లి మండలంలో ఈ యేడు మట్టి గణపతి ప్రతిష్టించడానికి ఉత్సాహం చూపారు. వివిధ సేవా సంఘాలు, పలువురు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేపట్టడంతో పిఒపి విగ్రహాల వైపు ప్రజలు కొంతమేర అనాసక్తి చూపారు.మరికొందరు మట్టితో స్వయంగా గణపతులను తయారు చేసి తమ ఇండ్లలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించారు.సోషల్ మీడియా,టీవీలలో వచ్చిన సమాచారంతో ప్రజలు మేల్కొని పర్యావరణ పరిరక్షణలో తాము భాగస్వాములం అని నిరూపించుకుంటున్నారు. 50 నుండి 60 శాతం మంది ప్రజలు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలోని యువకులు,పిల్లలు తమ తమ కాలనీల్లోపెద్ద ఎత్తున మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్టించారు.మొదటి రోజు వినాయకున్ని తమ తమ గ్రామాల్లో భారీ ర్యాలీ,బారాత్లతో మండపాల వద్దకు తీసుకొచ్చి ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 11 వరకు విఘ్నేశ్వరుని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు.

## వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

వర్షపాతం కారణంగా వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం ప్రజా సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల గోదావరి నది తీరం, మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను ఆర్ఐ శిరీషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యలో వరద పరిస్థితులు ఏర్పడనున్న దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు ఎవరు అటువైపుగా వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆసుపత్రికి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. అనంతరం హాజీపూర్ మండలం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మండల తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి, ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి వివరాలను ఎల్లంపల్లి డిఈ, ఏఈ లను అడిగి తెలుసుకున్నారు. వరద నీటి ఇన్ ఫ్లో అధికంగా ఉన్నందున అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. అత్యవసర చర్యల కొరకు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ముల్కల్ల లోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గల్లి క గణేష్

**శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు**

**హాజరైన కాలనీవాసులు.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**



గణపతి నవరాత్రులను పురస్కరించుకొని చిన్నగూడూరు మండల కేంద్రంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బొడ్రాయి కాలనీలో ప్రతి ఏడాది మాదిరిగానే నిర్వహించిన పూజా కార్యక్రమంలో కాలని వసూలు, పిల్లలు పాల్గొని భక్తిశ్రద్ధలతో గణేశుడిని ఆరాధించారు. అన్ని విఘ్నాలు తొలిగి గణేశుని శుభాశీస్సులు కలగాలని కోరుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకుడి విగ్రహ ప్రతిష్టింపజేశారు. నవరాత్రుల్లో భాగంగా భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రతిరోజు విఘ్నేశ్వరుడు పూజలందుకుంటారని ఈ సందర్భంగా భక్తులు, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బోయిని పెద్ద యాకయ్య, మంచాల గౌరీ శంకర్, బొల్లం రాము, బోయిని చిన్న యాకన్న, మాచర్ల దేవేందర్, షేక్ రహీం పాషా, పేర్ల రాంబాబు, మాచర్ల వెంకన్న, పసునాది శ్రీను, దాసరి నరేందర్, మొగలగాని మల్లయ్య, తునికి రమేష్, బోయిని కళ్యాణ్, మాచర్ల దుర్గాప్రసాద్, వివేక్, ఉత్సవ కమిటీ మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని భారీవాన.. పొంగిపోర్లుతున్న వాగులు వంకలు..

**జలమయమైన లోతట్టుప్రాంతాలు, నీటమునిగిన పంటపొలాలు..**

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**



మాక్లూర్ మండలంలో భారీవర్షాలు. దంచికొడుతూన్నాయి. బుధవారం ఉదయం నుండే భారీవానలు ఎడతెరిపిలేకుండా కురుస్తున్నాయి.చెరువులు, కుంటలు,మత్తల్లు,వాగులు, వంకలు, పొంగిపోర్లుతున్నాయి. జనజీవనం ఇళ్ళకే పరిమితమయ్యారు. మండలం అన్నిగ్రామాల పంచాయతి సెక్రెట్రీలు, గ్రామాలలో పాత ఇండ్ల గురించి ఆరాతీస్తున్నారు. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ లోతట్టుప్రాంతాలలో పోలీస్ సిబ్బందితో కలిసిపర్యటిస్తూ, పరిస్థిని వీక్షిస్తున్నారు. ప్రజలు ఎట్టి పరిస్తులలో బయటకురావద్దని,కర్షకులు పొలాల వైపు వెల్లకూడదని, తెలిపరిచారు. విద్యుత్ సమస్యలుంటే ఎలక్ట్రిషియన్ పిలిపించి,సరిచేయించికోవాలని తెలియపరిచారు. ముఖ్యంగా ఘణేష్ మండపాలవద్ద కరెంట్ వైర్లు,స్పీకర్లు తడిచేతులతో, ముట్టకూడదని,పిల్లలను దూరంగా ఉంచాలని తెలియజేశారు.

## సాతాపూర్‌లో ఇంటర్ విద్యార్థి అదృశ్యం...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**

ఇంటర్మీడియట్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామంలో చోటుచేసుకొంది.వివరాల్లోకి వెళ్తే, సాతాపూర్ గ్రామానికి చెందిన ఇరగందుల శివ (17)బోధన్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.గత సోమవారం మధ్యాహ్నం సమయంలో కాలేజీకి వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరిన శివ,ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. శివ అన్న ఇరగందుల నాగరాజు ఈ విషయమై రెంజల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.నాగరాజు ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా కేసు నమోదు చేసుకున్నామని, గల్లంతైన విద్యార్థి శివ కోసం విచారణ ప్రారంభించామని ఎస్సై కె.చంద్ర మోహన్ తెలిపారు.శివ ఆచూకీ తెలిసినవారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.



## ఎడపల్లిలో మట్టి వినాయకుని విగ్రహాల ఉచిత పంపిణీ...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలో స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆ సంఘం అధ్యక్షుడు పి.రాజలింగం తెలిపారు.మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద బుధవారం సుమారు 360మట్టి వినాయకుని ప్రతిమలను ఎడపల్లి ఎస్సైముత్యాల రమ,సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డిలు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజలింగం మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరము సంవత్సరము మట్టి వినాయక విగ్రహాలు తయారు చేయించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు పిఒపి తో తయారైన విగ్రహాలను పూజించకుండా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించాలని ఆయన కోరారు. ఎడపల్లి స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం గత 13సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతుందని తెలిపారు.అలాగే స్థానిక ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీ నివాస్, ఎల్లయ్య యాదవ్, కె.రాంచందర్ లు తమ సంఘం ప్రతినిధులు ఎస్ గంగాధర్, గంగారెడ్డి, కళాశంకర్, , మెర్సీ, నరసింహ రాజు, తదితరులు పాల్గొననున్నారు

## నాపై కావాలనే అసత్య ఆరోపణలు

**జయ్యారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలోని ముద్రాజ్ కమ్యూనిటీ భవనాన్ని ఆక్రమించారు అని కొందరు నాపై వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నాడు ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి నా సొంత స్థలాన్ని దాదాపు మూడున్నర గుంతల భూమిని కమ్యూనిటీ భవనానికి ఇచ్చినాను అని ఎనిమిది లక్షలకు ఎక్కువగా ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చినాయి అని కానీ నేను ఇంకా ఎనిమిది లక్షల రూపాయలు ఆ భవన నిర్మాణానికి ఖర్చు చేశాను కొంతకాలం నుండి కుటుంబ పరిస్థితుల దృష్ట్యా కమ్యూనిటీ భవనంలో నివాసం ఉంటున్నానని అది కూడా ముదిరాజ్ కుల పెద్దలకు చెప్పడం జరిగిందని కావాలనే నాపై బురదజల్లే ఆరోపణలు చేస్తున్నారని జయ్యారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల మధ్య పాత్రికేయుల సమావేశంలో తెలియజేశాడు.



# "వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం"

**భాధితులను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ధర్పల్లి,వాడి**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలం వాడి గ్రామాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే సందర్శించి వరద భాదితులను పరామర్శించారు. గురువారం ఓన్నజీపేట గ్రామం శివారులో వున్నా ముత్యాల చెరువు పూర్తిగా తెగిపోవడతో భారీగా నీళ్లు ఫ్లో రావడంతో వాడి గ్రామంలోకి చేరాయి. గ్రామం లోని అన్ని ఇండ్లల్లోకి భారీ ఎత్తున నీళ్లు వచ్చి, బియ్యం, వంట సామాగ్రి తడిసి ముద్దయింది. విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతి వాడి గ్రామంలోని వాడ వాడకు తిరిగి వరద భాదితులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షల కారణంగా ముత్యాల చెరువు తెగిపోవడంతో నీళ్లు ఉధృతంగా రావడంతో మద్దుల తండాకు వాడి గ్రామానికి మధ్యలో ఉన్న బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయ్యా యని, వాడి గ్రామంలో కరంట్ స్తంబాలు, ఇండ్లల్లోకి నీళ్లు వచ్చి వంట సామాగ్రి మొత్తం పాడైపోయాయని అన్నారు. కొంతమందిని ఓన్నజీపేట హై స్కూల్‌లో షెల్టర్ ఇవ్వడం జరిగిందని, వారికి అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకోతుందని అన్నారు. కరెంట్ స్తంభాలను త్వరగా రిపేర్ చేయమని విద్యుత్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే బీరప్ప తండా, నడిమి తండా, లక్ష్మి చెరువు తండాలో నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పర్యటించి, వారికి కావాల్సిన ఆహార పదార్థాలను వెంటనే అందించాలని అధికారులను కోరారు. అనంతరం సిరికొండ మండలం లోని కొండూరు గ్రామ వద్ద బ్రిడ్జ్ తెగిపోవడంతో పరిశీలించారు. బ్రిడ్జ్ సగభాగం తెగపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయని, కొండూరు గ్రామంలో 150 ఇళ్లలోకి నీరు చేయడంతో బాధితులకు ఆహార సామాగ్రి వెంటనే ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అనంతరం పెద్దవాళ్లగోట్ లో రెండు కూలీ లైన్లను పరిశీలించారు. ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. పెద్దవాళ్లగడ్డ చిన్నవాళ్లకి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని, త్వరలోనే పనులు చేపడతామని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఊర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ మంత్య నాయక్, మాజీ ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, నిజాంబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్, ఇందాల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి, ఓన్నజీపేట మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రామన్న గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సారెడ్డి, రామన్న, గ్రామ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సామాజిక కార్యక్రమాలలో 'అంజనీ పుత్ర' ముందు

**అంజనీ పుత్ర ఆధ్వర్యంలో**
**ఘనంగా అన్నదాన కార్యక్రమం**
**అన్నదాత సుఖీభవ అంటూ**
**ఆశీర్వదించిన భక్తులు**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతన అందించేందుకు, నిర్వహించేందుకు అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుం టుందని జిల్లాలోని ప్రముఖ అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు తెలిపారు. వినాయక నవరాత్రులు ప్రారంభమైన రెండవ రోజు గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 2వేల మంది ప్రజలు, భక్తులు ఈఅన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అన్నదాత సుఖీభవ అంటూ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రతినిధులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండి పిల్లి రవి లు మాట్లాడుతూ, అన్ని అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో అంజనీపుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడిందన్నారు. దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్టించిన ప్రతి చోట అన్నదానం తప్పనిసరైందని, జనాభా సంఖ్యకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**నోరూరించే వంటకాలతో విందు భోజనం**

ఈ అన్నదాన కార్యక్రమంలో నోరూరించే హల్వా, జిలేబీ, ఒకవైపు, చింతపండుతో చేసిన పులిహోర మరోవైపు ఔరా అనిపించేలా వంకాయ మసాలా ఇంకో ప్రత్యేక వంటకం, వెజ్ బిర్యానీ, పాలకూర పప్పు, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ, సాంబార్, పెరుగు, టమాట, దోసకాయ చట్నీలు, పాపడాలు తదితర నోరూరించే వంటకాలతో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విందు భోజనాన్ని తలపించింది. వంటల విషయంలో అంజనీ పుత్ర సంస్థ ఎక్కడా తగ్గకుండా అతిధి దేవోభవ అన్న విధంగా అతిథులను దేవుడుగా భావిస్తూ భక్తులకు భోజనాలు అందించారు. అందుకు తగ్గట్టు భారీగా ఏర్పాట్లు చేసారు. భక్తులకు కడుపు నిండా భుజించేలా వారికి ఇబ్బంది కలగకుండా, ఏర్పాట్లు చేసి, వడ్డించారు. జిల్లా వ్యాప్తంగా అంజనీ పుత్ర గణపతి మండపం గురించి ప్రత్యేకంగా చర్చించుకునేలా వసతులు కల్పించడంతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఉప్పొంగుతున్న గోదావరి...

**కందకుర్తి అంతరాష్ట్ర బ్రిడ్జిపై నుండి ప్రవహిస్తున్న గోదావరి..**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**
గతమూడు రోజులుగా నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీనితో వాగులు, వంకలు పొంగిపొర్లడమే కాకుండా,గోదావరి నదికి కూడా వరద ఉధృతి పెరిగింది. ఎగువ ప్రాంతాల్లో కూడా కురుస్తున్న వర్షాల కారణంగా, రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద ఉన్న అంతరాష్ట్ర వంతెన పై నుండి గోదావరి నది ప్రవహిస్తోంది. దీనితో వంతెనపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.పంటపొలాలు పూర్తిగా నీట మునగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరద ఉధృతి ఇంకా పెరిగే అవకాశం ఉందని రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రజలను, రైతులను, పశువుల కాపర్లను హెచ్చరిస్తున్నారు.అటువైపుగా వెళ్లవద్దని, చేపల వేట కు కూడా వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు.గోదావరి వంతెన పైనుండి ప్రవహిస్తున్న దృశ్యాలను చూసేందుకు ప్రజలు అక్కడికి చేరుకుంటున్నారు. ప్రజలు, ప్రయాణికులు అటు వైపు వెళ్లకుండా రెంజల్ పోలీసులు చెక్‌పోస్ట్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.ప్రయాణికులు, ప్రజలు ఈ పరిస్థితులను అర్థం చేసుకొని, సూచనలను పాటించి సురక్షితంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**టిబిజికేఎస్ ఆధ్వర్యంలో ఆందోళన**




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ డిమాండ్ చేశారు. యూనియన్ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు గురువారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలుపుతూ, పలు డిమాండ్లపై సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియాలోని పలు గనులు, విభాగాల్లో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో కారుణ్య నియామకాలు ఎత్తివేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, గెలిచిన సంఘాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. గతంలో సైతం కారుణ్య నియమకాలు వద్దు అని సంతకాలు పెట్టిన ఈ సంఘాలు మరలా గత దోరణిలోనే నడుస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికుల అనారోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని, కారుణ్య నియమకాలను అమలు చేసిన చేసిన ఘనత ఆయనకు, బిఆర్ఎస్ కు దక్కుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణికి వచ్చిన లాభాల పై కార్మికులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయ పన్ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డు కు వెళ్లే కార్మికులందని అన్ ఫిట్ చేయాలని, 24 సర్వీస్ కాలపరిమితిని 36 నెలలకు పెంచాలని డిమాండ్ చేశారు. జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ కు పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడకల్ బోర్డుకు పిలిచి, వారందరినీ అన్ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గు గనులు కేటాయించాలన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతన బదిలీల పాలసీని రద్దు చేయాలని, బదిలీల పాలసీ పారదర్శక ఉండేలా చూడాలన్నారు. ఈసందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించు చలో కొత్తగూడెం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియాలోని టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏరియా క్రీడల కోఆర్డినేటర్, కెప్టెన్ల ఎన్నిక

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)నకు సంబంధించి 61వ వార్షిక క్రీడలలో భాగంగా క్రీడల ఏరియా కోఆర్డినేటర్, జనరల్ కెప్టెన్, ఇతర కెప్టెన్ లకు సంబంధించిన వివరాలను బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం జి దేవేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, క్రీడల ఏరియా కోఆర్డినేటర్ గా శివకృష్ణ, జనరల్ కెప్టెన్ గా శ్రీనివాస్, ఇండోర్ కెప్టెన్ గా ఓం నారాయణ, బాడీ బిల్డింగ్ కెప్టెన్ గా బత్తుల వెంకటస్వామి, వెయిట్ అండ్ పవర్ లిఫ్టింగ్ కెప్టెన్ గా ఎం వెంకటేశ్వర్లు, బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ గా బానయ్య, క్రికెట్ కెప్టెన్ గా పి క్రాంతి, అథ్లెటిక్ కెప్టెన్ గా కే రమేష్, హాకీ కెప్టెన్ గా ఎస్ క్రాంతి కిరణ్, వాలీబాల్ కెప్టెన్ గా వంగా రాములు, కల్చరల్ కెప్టెన్ గా ప్రభాకర్, బాస్కెట్ బాల్ కెప్టెన్ గా మనోహర్, ఫుట్ బాల్ గా శివకుమార్, చెస్ కెప్టెన్ గా కనకయ్య, క్యారమ్స్ కెప్టెన్ గా మొహిస్సిన్ అలీ, షటిల్ కెప్టెన్ గా రాజనర్సు, లాన్ టెన్నిస్ కెప్టెన్ గా ముదం కిషన్, టేబుల్ టెన్నిస్ కెప్టెన్ గా పిల్లి వెంకటేశ్వర్లు, స్విమ్మింగ్ కెప్టెన్ గా వెంకటేష్, కబడ్డీ కెప్టెన్ గా రవి కుమార్, ఉమెన్స్ రిప్రజెంటిటివ్ విమల కుమారి లను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, జిఎం చర్చల కమిటీ సభ్యుడు సివి రమణ లు పాల్గొన్నారు.

# ఫేక్ ప్రెస్ ఐడితో వ్యక్తి హల్చల్

**అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఓం సాయి శ్రీనివాస బార్ అండ్ రెస్టారెంట్ లో ఫేక్ ప్రెస్ ఐడీతో వ్యక్తి హల్చల్ చేశాడు. మంచిర్యాల ఎస్ఐ మజారుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం, సయ్యద్ సిరాజ్, అతని మిత్రుడు గురువారం మద్యం త్రాగడానికి మంచిర్యాల పట్టణంలోని ఓం సాయి శ్రీనివాస బార్ అండ్ రెస్టారెంట్ కు వచ్చి, ఉచితంగా బిర్యాని తిని, డబ్బులు ఇవ్వమంటే తాను వి6 రిపోర్టర్ అని చెప్పి, డబ్బులు ఇవ్వకుండా గొడవ గొడవపడ్డారు. రెస్టారెంట్ యజమాన్యం వేరే వారిని సంప్రదించగా, అతను వి6 రిపోర్టర్ కాదని,ఫేక్ ఐడితో తిరుగుతున్నాడని తెలిసి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, రెస్టారెంట్ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# బిజెపి జిల్లా పదాధికారుల నియామకం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా పదాధికారులను నియమించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ జిల్లా కమిటీలో ఆరుగురు ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు కార్యదర్శులు, జిల్లా కోశాధికారి, జిల్లా కార్యాలయ కార్యదర్శి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, జిల్లా మీడియా కన్వీనర్, జిల్లా ఐటీ కన్వీనర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు 45 మంది జిల్లా కార్యవర్గ సభ్యులను, 10 మంది శాశ్వత జిల్లా ఆహ్వానితులను, 10 మంది ప్రత్యేక ఆహ్వానితులను నియమించడం జరిగిందని, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. పార్టీకి చాలా కాలంగా పనిచేస్తున్న వారి సేవలను గుర్తించి, ఈ నియామకం జరిగిందని, అదే విధంగా కొందరి రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, బాధ్యతలు అప్పగించడం జరిగిందని వివరించారు. సామాజిక వర్గాలకు, మహిళలకు సరైన ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. త్వరలోనే జిల్లా మోర్చా ల అధ్యక్షులను, మోర్చా జిల్లా కమిటీలను, అసెంబ్లీ కన్వీనర్ లను నియమించడం జరుగుతుందన్నారు. పదాధికారులందరూ పార్టీకి సమయం ఇచ్చి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా పట్టి వెంకటకృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, పి కమలాకర్ రావు, కోడి రమేష్, ముత్తె సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా దుర్గం అశోక్, ఎనుగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శులుగా రాచర్ల సంతోష్, వైద్య శ్రీధర్, రత్నలక్ష్మీ నారాయణ రెడ్డి, రామగోని మహిధర్ గౌడ్, మంత్రి సురేఖ, జిల్లా కోశాధికారిగా రమేష్ జైన్, ఆఫీస్ కార్యదర్శిగా తోట మల్లికార్జున్, సోషల్ మీడియా ఇంచార్జ్ గా మెట్టుపల్లి జయరామారావు, మీడియా కన్వీనర్ గా పల్లె రాకేష్, ఐటీ ఇంచార్జ గా ముచ్చకృతి కిషోర్ లను నియమించినట్లు తెలిపారు.

# త్వరలోనే మహిళా ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం

**జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష నిర్వహించేందుకు కృషి**
**ఎస్సీడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకపోయి, సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో జిఎం కార్యాలయ యూనియన్ పిట్ కార్యదర్శి సృజన గీతిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష నిర్వహించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కార్మికుల సొంతింటి కల సహకారం కోసం కృషి చేస్తామని తెలిపారు. వీటితోపాటు సింగరేణి సంస్థను సైతం రక్షించుకునే బాధ్యత సైతం ఉద్యోగులపై ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయి డబ్బులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజులలో సమస్యలపై మహిళ ఉద్యోగుల సైతం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా ఉద్యోగస్తులు చైల్డ్ కేర్ లీవ్ ఇప్పుడు ఉన్నటువంటి 15 రోజులను 7 రోజులుగా మార్పు చేస్తూ, సంవత్సరానికి మూడు పర్యాయాలు పెట్టుకునే అవకాశం ఉన్న సిసిఎల్ ను సంవత్సరానికి ఆరు పర్యాయాలుగా మార్పు చేయాలని కోరుతూ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని పత్రాన్ని సీతారామయ్యకు అందజేశారు. సీతారామయ్య స్పందిస్తూ, ఈ విషయంపై అన్ని ఏరియాలోని మిగతా మహిళ ఉద్యోగస్తులను ఏకం చేసి, వారి అభిప్రాయం మేరకు కార్పొరేట్ స్ట్రక్చరల్ సమావేశంలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, జిఎం చర్చల కమిటీ ప్రతినిధి సివి రమణ, జిఎం కార్యాలయ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి బొమ్మ శ్రీనివాస్, ఫిట్ కమిటీ సభ్యులు టి జ్యోతి, దేవులపల్లి జలధి, సుమలత, బింగి సత్యనారాయణ, మహిళా ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# దేశ శాంతి కోసమే 50 రోజుల ఉపవాస దీక్షలు

**కల్వరీ మినిస్ట్రీస్ ప్రముఖ పాస్టర్ ప్రవీణ్**
**కల్వరి మినిస్ట్రీస్ లో అట్టహాసంగా ప్రారంభమైన ఉపవాస ప్రార్ధనలు**
**పాస్టర్ ప్రవీణ్ 50 రోజుల దీక్షలకు భారీగా తరలి వచ్చిన భక్తులు**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



దేశ శాంతి కోసమే 50 రోజుల ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు బెల్లంపల్లి కల్వరి మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ స్పష్టం చేశారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి, సోమగూడెం రహదారి మధ్యలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ లో 13వ 50 రోజుల ఉపవాస ప్రార్ధన పండుగలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 13వ యాభై రోజుల ఉపవాస దీక్షలను పాస్టర్ ప్రవీణ్ తెల్లటి పావురాళ్లను శాంతిగా ఎగరవేసి, ఉపవాస దీక్షలను ప్రారంభించారు. ప్రారంభం రోజే కల్వరి మినిస్ట్రీస్ బెల్లంపల్లి ప్రాంగణం అంతా వేల మంది భక్తులు, క్రైస్తవులు, ప్రజలతో నిండిపోయింది. ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ మాట్లాడుతూ, గురువారం నుండి ప్రారంభించబడిన 50 దినాల ఉపవాస ప్రార్ధనలలో లక్షలాదిగా తరలివచ్చి, దేవుని దీవెనలు పొందవలసిందిగా యావత్ భారతదేశ, ఇతరదేశ ప్రజలకు పిలుపునిచ్చారు.´దేశ శాంతి కొరకు, ప్రజల ఐక్యత, శాంతి సమాధానాలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. భారత దేశ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తులను, ప్రజలందరినీ దీవించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల పాస్టర్లు, భక్తులు, కల్వరి నిర్వాహకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# ఏరియా స్టోర్స్ నూతన కార్యాలయం ప్రారంభం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి ఏరియా స్టోర్స్ కార్యాలయ భవనాన్ని రెనోవేషన్ చేయగా, గురువారం ఏరియా జిఎం జి దేవేందర్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సింగరేణి యాజమాన్యం కార్మికులకు అన్ని వసతులు కల్పిస్తుందని, పని ప్రదేశాలలో కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించేలా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా స్టోర్స్ డివైజిఎం సురేష్, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, సివిల్ ఎస్సీ రాము, సీనియర్ పిఓ బొంగుని శంకర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, ఏఐటియుసి జిఎం చర్చల కమిటీ సభ్యుడు సివి రమణ, ఏఐటీయూసీ స్టోర్స్ ఫిట్ కార్యదర్శి కె ఓదేలు, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు, స్టోర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అన్ లైన్ ఇన్వెస్ట్మెంట్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పట్టణంలో సైబర్ మోసం**

**పెట్టుబడి పేరుతో మహిళ నుండి 6.37 లక్షల ఆన్లైన్ మోసం**

**పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
అన్ లైన్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ గురువారం పట్టణంలో తెలిపారు . పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ లైన్ పెట్టుబడి మోసం వెలుగులోకి వచ్చిందని, పట్టణానికి చెందిన మహిళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి, సుమారు 6.37 లక్షల రూపాయలు పోగొట్టుకున్న సంఘటన చోటుచేసుకుందన్నారు. పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన ఒక మహిళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి సుమారు 6,37,760 రూపాయలు పోగొట్టుకున్నారు మే 3, 2025న బాధితురాలు తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో తౌ అండ్ రిపేర్ అనే ప్రకటన చూడగా, ఈ ప్రకటనలో పెట్టుబడి పెడితే డబ్బు రెట్టింపు అవుతుందని ఉండడంతో దానిని నమ్మిన ఆమె లింక్ పై క్లిక్ చేశారు. ఈ ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు ఆమెను టెలిగ్రామ్ యాప్ లో చేరమని సూచిస్తూ, ఆమెకు మొదట నమ్మకం కలిగించటానికి బాధితురాలి ఖాతాలో ఐదు వేల రూపాయలు జమ అయినట్లు చూపించారు. కానీ ఆ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి వీలు కాలేదు. ఆమె ఖాతా వివరాలు తమ వద్ద ఉన్నాయని, మరింత డబ్బు పంపకపోతే నష్టపోతారని, మాయమాటలు చెప్పి, ఒత్తిడి చేశారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు తన బ్యాంకు ఖాతాతో పాటు తన స్నేహితుల ద్వారా సైతం నగదును వారు చెప్పిన వేరువేరు గుర్తుతెలియని బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేశారు. బాధితురాలు వారి గుర్తింపుకు అడగగా తాము నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్, నేషనల్ క్రైమ్ ఎన్ఫోర్స్మెంట్ నెట్వర్క్ లకు చెందినవారమని తెలుపుతూ నమ్మించడానికి కొన్ని నకిలీ పాత్రలు టెలిగ్రామ్ లో పంపించారు. తాను పంపిన డబ్బు తిరిగి ఇవ్వమని అడగగ్గా ఆమె ఖాతా హోల్డ్ లో ఉందని, మరిన్ని డబ్బులు పంపుతేనే అన్ హోల్డ్ చేస్తామని చెప్పి, మరింత డబ్బు రాబట్టడానికి ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితురాలు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సిఆర్పి)లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆ: ఆయన తెలిపారు.

**సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఈ ఘటన దృష్టిలో ఉంచుకొని ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సూచించారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బులు సైబర్ నేరగాళ్ల పాలు చేయవద్దన్నారు. అధిక రాబడి ఆశ చూపితే నమ్మవద్దని, సోషల్ మీడియాలో వచ్చే డబ్బు రెట్టింపు చేస్తాం, తక్కువ సమయంలో అధిక లాభాలు వంటి ప్రకటనలు అసలు నమ్మవద్దన్నారు. అపరిమితమైన లాభాలు ఎవరు ఇవ్వలేరని గ్రహించాలని సూచించారు. అపరిచితులతో ఆర్థిక అభివృద్ధిలో నిర్వహించవద్దన్నారు. టెలిగ్రామ్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ వంటి మాధ్యమాలతో పరిచయమయ్యే గుర్తు తెలియని వ్యక్తులు చెప్పిన ఖాతాలకు డబ్బులు పంపవద్దని తెలిపారు. ప్రభుత్వ సంస్థలైన ఎన్ఎస్ఈ, ఆర్బీఐ, సిబిఐ, మొదలైన వాటి పేర్లతో పంపే నకిలి గుర్తింపు కార్డులు పత్రాలు చూసి ప్రజలు మోసపోవద్దని, నకిలీ పత్రాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డబ్బు పంపమని ఎవరైనా ఒత్తిడి చేస్తే అది కచ్చితంగా మోసమని గ్రహించాలని, వెంటనే ఆ సంభాషణను ఆపివేయాలని, ఒత్తిడి లొంగవద్దని తెలిపారు. యాప్ ల డౌన్లోడ్ చేసుకోవడంలో సైతం జాగ్రత్త వహించాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులపై క్లిక్ చేసి, ఎలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయవద్దన్నారు. ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కాల్ చేయాలని లేదా %షఴఴ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మోసం జరిగిన మొదటి గంటలో (గోల్డెన్ అవర్) ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, తమను తాము కాపాడుకోవాలని, ఇతరులకు సైతం అవగాహన కల్పించాలని కోరారు.

## కార్మికుల సంక్షేమానికి సింగరేణి కృషి

**ఏరియా జీఎం జి దేవేందర్**

**మహిళ ఉద్యోగుల కొరకు జిఎం కార్యాలయంలో క్రేచ్, పార్కింగ్ షెడ్ ప్రారంభం**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**
సింగరేణి కార్మికుల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం కృషి చేస్తుందని ఏరియా జీఎం జి దేవేందర్ తెలిపారు. ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేచ్(శిశు సదనం), ద్విచక్ర వాహనాల పార్కింగ్ షెడ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణిలో మహిళా ఉద్యోగులు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో వారి సౌకర్యార్థం శిశు సదనమును నూతనంగా జిఎం కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సదనం ఆరేళ్ల లోపు పిల్లలను కేర్ టేకర్ దగ్గర ఉండి చూసుకుంటారని, మంచి వాతావరణం, ఆట బొమ్మలు, విలాసవంతమైన రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మహిళా ఉద్యోగులు వారి ద్విచక్ర వాహనాలను నిలుపుకోవడానికి బైక్ షెడ్ ను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ, శిశు సదనం ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, దీనికి కృషి చేసిన ఏరియా జిఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదనం ఏర్పాటుతో తమకు పని ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని, రెట్టింపు ఉత్సాహంతో పని చేయగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, సివిల్ ఎస్ఈ రాము, ఎఫ్ అండ్ ఏ డీజీఎం ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సివిల్ ఎస్ఇ శ్రీధర్, గుర్తింపు సంఘం నాయకులు, జిఎం కార్యాలయ అధికారులు, సివిల్ విభాగం అధికారులు, సూపర్వైజర్లు, మహిళా ఉద్యోగులు, జిఎం కార్యాలయ సిబ్బంది

## వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, సబ్ కలెక్టర్ కిరణ్మయి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ఎడతెరిపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు బాన్సువాడ డివిజన్ పరదిలోనిజుక్కల్నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోని మర్పల్లి, డోంగ్లీ మండలం సిర్పూర్ గ్రామాన్ని అతలాకుతలం చేశాయి. వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించడంతో గ్రామస్తులు తమ ఆస్తిపాస్తులను, జీవనాధారాలను కోల్పోయి తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నారు. ఇక ఈ అత్యవసర సమయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామపంచాయతీ పరిధిలోని మర్పల్లి గ్రామస్తులను ఎనిమిది బస్సులలో గోర్గల్ గ్రామ శివారులోని సొసైటీ ఫంక్షన్ హాల్లో పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేసి బాధిత కుటుంబాలకు తరలించారు. కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేసి అక్కడే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారికి కావాల్సిన వైద్య సేవలు కల్పించారు. డోంగ్లీ మండలంలోని ప్రభుత్వ పాఠశాల, మిర్జాపూర్ హనుమాన్ ఆలయంలో తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్న బాధితుల దగ్గరకు వెళ్లి వారిని పరామర్శించారు.

## మద్యం మత్తులో మహిళపై అఘాయిత్యం.. దాడి

**కేసు నమోదు చేసిన పోలీసులు**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో 55 సంవత్సరాల మహిళపై అఘాయిత్యానికి పాల్పడి కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మొదటి జోన్ కు చెందిన 55 సంవత్సరాల మహిళను ఆమె ఇంటి ముందు నివాసం ఉండే సింగరేణి ఉద్యోగి గంధం శ్రీకాంత్ (31) తన ఇంట్లో పప్పు ఉడికిందా, లేదా అనీ చూడ్డానికి బాధితురాలిని ఇంట్లోకి పిలిచి, ఆమె లోపలికి వచ్చినా వెంటనే తలుపులు మూసి, ఆమెని చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ, డబ్బులు ఇస్తాను చెప్పినట్టు విను లేకపోతే చంపేస్తానని బెదిరించాడు. ఆమె భయంతో గట్టిగా అరవడంతో దగ్గరలో ఉన్న బాధితురాలి కోడలు వచ్చి నిందితుడి ఇంటి తలుపు కొట్టడంతో నిందితుడు ఇంటి వెనుక గోడ దూకి పారిపోయాడు. ఈ ఘటన పై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జలమయం అయిన రోడ్లు, వంతెనలు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు**

**అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**
జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు



దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ధంసలాపురం రహదారిపై కలెక్టర్ పరిశీలన

**వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**



**టైమ్స్ ఆఫ్ వార్త, చింతకాని**
భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం చింతకాని మండలంలోని రామకృష్ణాపురం చెరువు అలుగు పారి ధంసలాపురం వద్ద ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారిపై వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వాహన రాకపోకలు, ప్రజలు వంతెన దాటకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధిక వర్షాలు కురిసే అవకాశమున్నందున అధికారులు పూర్తి సన్నద్ధతతో ఉండాలి, లోతట్టు ప్రాంతాల ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలి, వరద ప్రభావిత ప్రాంతాల్లో రాకపోకలను పూర్తిగా నిరోధించాలి, అవసరమైతే ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు చేపట్టాలి, ఇరిగేషన్ అధికారులు నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలి. వరద ప్రభావితులు 1077 లేదా వాట్సాప్ నెంబర్ 9063211298 ద్వారా సమాచారం అందించవచ్చు. కలెక్టర్తో పాటు ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పొరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఉన్నారు.

## భరత్ చిత్రపటానికి నివాళులు..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



సీతంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నారా పోగు మల్లికార్జున కుమారుడు నారా పోగు భరత్ దశ దిశ కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీతంపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య , మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు ,మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు , కంభంపాటి వెంకటేశ్వర్లు , బిక్షమయ్య , వెంకటేశ్వర్లు , జక్కుల వెంకటేశ్వర్లు, బోరా బ్రహ్మం, నార పోగు అశోక్ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసినారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా**



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగుల మీరా సూచించారు. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ,వాగుల వద్ద చెరువుల వద్ద మునేటి పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. ప్రమాదవశాత్తు ఎవరైనా ప్రవాహ ఉధృతిలో చిక్కుకున్న ఇతర అత్యవసర సమయాల్లో డయల్ 100 ను సంప్రదించాల్సిందిగా ఆయ న అన్నారు.ఎట్టి పరిస్థితులను ప్రమాదాలను కోరి తెచ్చుకోవద్దని ఆయన హితవు పలికారు.

## గుండ్లకుంటవాగు పొంగి ట్రాఫిక్ జామ్

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



రామకృష్ణాపురం ఖమ్మం సరిహద్దులో గల బోనకల్ ఖమ్మం రహదారిపై గుండ్లకుంట వాగుపొంగి రోడ్డు కొట్టుకుపోయింది. బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల కందికుంట చెరువు అలుగుపడి గుండ్లకుంట వాగు పొంగి ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై వరద ఉధృతికి రోడ్డు కొట్టక పోయింది. దీంతో సుమారు మూడు గంటలు ట్రాఫిక్ జామ్ అయింది. అటుగా వచ్చిన ఆర్టీసీ బస్సులు ఆగిపోవడంతో బస్సులో ప్రయాణికులు వాహనదారులు ఆటో వాళ్ళు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత ఎన్నో ఏళ్ళుగా ఈ వాగు పై నిర్మించిన చెప్టా ఎత్తు లేకపోవడంతో చిన్న వర్షాలకు కూడా కందికుంట చెరువు అలుగుపడి పడి వరద రోడ్డుపైకి వచ్చి రోడ్డు కొట్టకపోయి ట్రాప్ జామ్ అవుతుంది. గత వారంలో కురిసిన వర్షానికి రోడ్డు కుంగి పోయింది. తూతూ మంత్రంగా కృంగిన వరకు మట్టి పోసి ఆర్ఎంపీ అధికారులు చేతులు తెలుపుకున్నారు. వర్షం పడి చెరువు అలుగు పడితే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా దీన్ని తక్షణమే నిర్మించాలని అధికారులు రాజకీయ నాయకులు స్పందించి ఈ రోడ్డును ఎత్తు లేపాలని ప్రజల కోరుతున్నారు.

## ఘనంగా గణేశ్ ఉత్సవాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. ఒకవైపు భారీ వర్షాలు పడుతున్నప్పటికీ కొంత ఇబ్బందికరమైన వాతావరణంలో నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసినారు. నాగులవంచ బస్టాండ్ గణేష్ ఉత్సవాల కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు పులిహోర ,రవకేసరి, స్వీట్లు పంపిణీచేశారు .అయినాల గోవిందరావు, లెనిన్ కుమారి కూతురు, అల్లుడు అర్చన ,సందీప్పీటలపై కూర్చున్నారు.పూజారిరాళ్ల బండి శ్రీనివాస్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, జర్నలిస్ట్ జొన్నలగడ్డ మల్లేశ్వరి ,నిర్వాహకులుఅయినాల గోవిందరావు, బెంగళూరు బేకరీఎస్ ఏ రక్షిత్, పేర బోయిన సతీష్ ,మంద నిక్లేష్, ఎస్ కే నాగుల మేర, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,జొన్నలగడ్డ సాయి,కంచర్ల పూర్ణచంద్రరావు,బిళ్ళ కంటి గోపి, దుగ్యాల బసవయ్య , బిళ్ళ కంటి వంశీ, వినోద్ , కామిశెట్టి కోటి ,ఆళ్ల గోపి ,అన్నవరపు వెంకటేష్,మేకల నవీన్, ఎస్. కే అన్వర్ ,గంధం వంశీ,పేర బోయిన మహేష్, వడ్డెబోయిన వీరబాబు, కందిమల్ల మహేష్,మంద నిఖిలేష్, కాసాని బాలకుమార్,మంద జగన్ ,ఎస్ కే అఖిమ్, ఎస్ కే అమీద్ ,ఎస్ కే చిన్న మీరా,గ్రామస్తులు తోట సత్యం , బైరు శ్రీరాములు ధర్మపురి వీర కోటి తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టండి

**పొంగిన బండి రేవు..రాకపోకలకు అంతరాయం..**

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



భారీ వర్షాలు వచ్చినప్పుడు వచ్చినప్పుడల్లా బండి రేపు పొంగటం ఏడు గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడుతుంది. చీటింగ్ మాటికి ఖమ్మం వెళ్ళాలి అన్న ఖమ్మం, విజయవాడ పరిసరాలకు వెళ్ళటం కోసం తప్పనిసరిగా వారు నాగులంచ రావాల్సి ఉన్నది .దీంతో వారికి చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి .ముఖ్యంగా కిరాణం సరుకు మొదలగుపనులు కోసం చీటికిమాటికి నాగులంచ రావలసిన పరిస్థితి ఉన్నది. దీంతో వాగు పొంగినప్పుడల్లా ఆ గ్రామాల ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. పై విషయాన్ని మధిర శాసనసభ్యులు ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క దృష్టికి కాంగ్రెస్ నాయకులతో పాటు మిగతా పార్టీ నాయకులు కూడా అనేకసార్లు తీసుకురావడం జరిగింది. కానీ బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి వర్యులు దీనిపై దృష్టి పెట్టి ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
29-08-2025


# కామారెడ్డి వరద పరిస్థితిపై సీతక్క సమీక్ష



## టెలికాన్ఫరెన్స్‌లో సూచనలు-అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:**
కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి సీతక్క గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు సబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ శెట్‌కార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్రతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గినా అప్రమత్తత లోపం లేకుండా చర్యలు కొనసాగించాలి, ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు చేయాలి, లోతట్టు ఇళ్లలో నీరు చేరితే వెంటనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి, విద్యుత్, మంచినీటి, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖలు వెంటనే నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి, గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి, వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి, ముంపు ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తామని మంత్రి సీతక్క, సలహాదారు సబ్బీర్ అలీ, ఎంపీ సురేష్‌కుమార్ శెట్‌కార్ తెలిపారు.

# పర్యావరణ హితం కోసం రేఖా చారిటబుల్ ఫౌండేషన్ ముందడుగు

## బోయపల్లి రేఖ రేఖ చారిటబుల్ ఫౌండర్ కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు



**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి( పోతరాజు వెంకన్న)**
జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అడివేముల గ్రామంలో రేఖా చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ హిత గణేశ నవరాత్రి వేడుకల భాగంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోయిన్పల్లి రేఖ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా , 5 అడుగుల ఎత్తు గల 15 మట్టి వినాయక విగ్రహాలను అడివేములతో పాటు జాజిరెడ్డిగూడెం తుంగతుర్తి మండలాలకు చుట్టుపక్కల గ్రామాలకు పంపిణీ చేశారు. కలర్లు వేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులతో చేసిన విగ్రహాల వల్ల కలిగే నీటి కాలుష్యం నివారణపర్యావరణ రక్షణ, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం ప్రజల్లో పర్యావరణ హిత వినాయకుల పూజా అలవాటు పెం పొందించడం ఈ సందర్భంగా రేఖా చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అధికారికంగా మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించేలా సందేశం ఇస్తే, తెలంగాణ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. కావున ప్రజలు మట్టి విగ్రహాలనే వాడాలని పర్యావరణం కాలుష్యం కాకుండా మన ముందు భవిష్యత్తు తరాలకు మనమందరం సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి రేఖ ఫౌండేషన్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ మడ్డి పద్మ పలువురు ప్రాముఖ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో భాగస్వాములు అయ్యారు.

# మందులు కావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే..!

## .ఇష్టారాజ్యంగా మెడికల్ యజమాని తీరు..!




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
మున్సిపాలిటీ పరిధిలో గల జనని మెడికల్ యజమాని తీరే వేరు తమకు ఇష్టం వచ్చిన సమయంలో మెడికల్ ను తెరవడం ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని డాక్టర్ తమ పిల్లలకు రాసి ఇచ్చిన మందులు వేరే మెడికల్ లో దొరకక పోవడంతో జనని మెడికల్ వారు సమయపాలన పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడానికి మెడికల్ ను పెట్టినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా మెడికల్ షాపులను తెరిచి ఉంచుతారు. కానీ జనని మెడికల్ షాప్ లోని మందులు దొరకాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకొని కూర్చోవాల్సిందే అనే విధంగా వీరి వ్యవహార శైలి మారింది. మొత్తానికి చూస్తుంటే ప్రజల కొరకు మెడికల్ అనే విధంగా, కాకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా డాక్టర్ ఉన్న సమయంలో మాత్రమే మెడికల్ తెరిచి ఉంచడం, డాక్టర్ లేని సమయంలో మెడికల్ బంద్ చేసి ఉంచడం, చేయడం వల్ల మళ్లీ మందులు అవసరం ఉంటే ఎప్పుడు తెరుస్తారో అని వేచి చూడాల్సిందే అనే విధంగా మెడికల్ యాజమాన్యం తీరు మార్చుకోవాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా చూడాలి తెలిపారు. ఇకనైనా సంబంధిత జిల్లా మెడికల్ అధికారులు సమయపాలనపై,అధిక డబ్బులు వసూళ్ల పై చర్యలు చేపట్టి ప్రజలకు అందుబాటులో మెడికల్ షాప్ ఉండే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# వినాయకుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:**






వినాయకచవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి పూజలు చేశారు. "ఓం గణ్ గణపతయే నమో నమః గణపతి బప్పా మోరియా" అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీమణి పుష్ప, కుమారుడు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, కోడలు సోని రెడ్డి, మనుమలు రుషాంక్ రెడ్డి, రిషిక్ రెడ్డి పాల్గొన్నారు. సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు ప్రజలకు శుభాలు, విజయాలు కలగాలని ఆకాంక్షిస్తూ పోచారం శ్రీనివాస్ రెడ్డి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, అనుచరులు ఆయన వెంట ఉన్నారు.

# అతివృష్టిలో మానవత్వం.. గర్భిణిని కాపాడిన 108 సిబ్బంది..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ఎల్లారెడ్డి మండలం వెలుట్లపేట గ్రామానికి చెందిన చందా కౌర్ (23), పవన్ కళ్యాణ్ భార్య, తన మొదటి ప్రసవ వేదనతో తీవ్రమైన పురిటినొప్పులు అనుభవించింది. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ సేవలకు ఫోన్ చేశారు.వర్షం బీభత్సంగా కురుస్తుండగా, రోడ్లు మునిగిపోయినా, పరిస్థితులు క్లిష్టంగా ఉన్నా 108 సిబ్బంది ధైర్య సాహసాలు చేసి గ్రామానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు, గర్భిణిని సురక్షితంగా బాన్సువాడ మాత శిశు సంరక్షణ ఆసుపత్రికి తరలించారు.ఈ సేవలో ముందుండి బాధ్యతగా వ్యవహరించిన వారు ఈఎంటి రమేష్ మరియు పైలట్ పుందరికం. అతి క్లిష్ట పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలకు తెగించిగర్భిణినికాపాడారు.కుటుంబ సభ్యులు హృదయపూర్వక ంగా స్పందిస్తూ –"ఇలాంటి వర్షంలోనూ మా అమ్మాయి ప్రాణాలను కాపాడటానికి 108 సిబ్బంది ముందుకు వచ్చారు. ముఖ్యంగా ఈఎంటి రమేష్ , పైలట్పుందరికం కి మా కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుంది" అని కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తూ "వర్షంలోనూ, ముప్పులోనూ వెనుకాడకుండా ముందుకు వచ్చి సేవ చేసిన 108 సిబ్బంది నిజమైన మానవతావాదులు.



# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే పోచారం

## ప్రజలకు పోచారం శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని కోరిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిలదగ్గరకు వెళ్ళవద్దు. అత్యవసరమైత ేతప్పప్రయాణాలు చేయకండి. కరంటుస్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దు. చిన్నపిల్లలను ఇంట్లోనేఉంచండి, బయటకురానివ్వద్దు. రైతులు తమ పంట పొలాలలో నిల్వ ఉన్నవర్షపునీటిని వెంటనేతొలగించండి.నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి పోచారం,ఘనపూర్ ల నుండి భారీగా వరద నీరు వస్తున్నందున 2 లక్షల క్యూసెక్కులకు పైగా అవుట్ ఫ్లో ఉన్నందున మంజీరా నది పరివాహక ప్రాంతం వాళ్ళు అప్రమత్తంగా ఉండాలి అని పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 80 మంది నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల 80 మంది నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రతి కార్యకర్త బలంగా పనిచేయాలి నస్రుల్లాబాద్, మైలారం, నెమలి, రాములగుట్ట, నాచుపల్లి, అంకోల్ గ్రామాలకు చెందిన మామిడి భూమయ్య (ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు), మెక్కా సాయి, పెరక కృష్ణరాజు, సంతోష్, గంగారం, సాయిలు, అక్కుతార్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షుడు అంజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేష్, సాయిబాబా, శివసూరి, నరసింహులు గౌడ్, టేకుర్ల సాయి, అల్లం రాములు, శేఖర్, దొంతి భాస్కర్, పోచయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై వెంకన్న

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**




మండల పరిధిలోని భారీ వర్షాల కారణంగా వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గురువారం ఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెళ్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు.ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు. అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు,అనంతరం చిన్నబిరవల్లి గ్రామం, పెద్దబిరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు. వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా ఏర్పాటు చేశారు,కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గుముఖం పట్టే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న తెలిపారు.

# భారీ వర్షాలతో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ, విజ్ఞప్తి చేశారు.. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలు, వాగులు,చెరువుల దగ్గరికి వెళ్ళొద్దని కోరారు.. పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..వర్షాల కారణంగా రోడ్లు మునిగిపోవడం, మురుగునీరు ఉప్పొంగడం,వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,అవసరమైతే తప్ప బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు..

# మంజీరా నది ఉగ్రరూపం..!

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ఎడతెరిపిలేని భారీ వర్షాలకు సింగూర్ .నిజాం సాగర్ ప్రాజెక్టు గేట్లు పూర్తిస్థాయిలో ఎత్తడం .కళ్యాణి ప్రాజెక్టు తొ పాటు సింగీతం రిజర్వాయర్ నీటి ప్రవాహం ఎక్కువ కావడం మంజీర నదిలో నీటి ప్రవాహం ఉప్పెనల ప్రవహిస్తూ మంజీరా ఉగ్రరూపం దాల్చింది వర్షం రాత్రి వరకు ఇలాగే వర్షం కురిస్తే ఈ నీటి ప్రవాహానికి అధికారులుకూడా అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది మంజీరా నది ఒడ్డున ఉండే గ్రామాలైన ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే . నిజాంసాగర్ మండలం తుంకి పల్లి . బాన్సువాడ మండలం బుడిమి . నాగారం. బీర్కుర్ మండలం దామరంచ .కిష్టాపూర్. బరంగేడి ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొంది భారీ గా పంట నష్టం జరగనుంది ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అధికారితో వర్ష ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వర్ష పరిస్థితులపై ఆరా తీస్తూ అధికారులకు పలు ఆదేశాలు ఇస్తున్నారు

# ప్రధాన రహదారి పైకి భారీగా వరద నీరు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం నసూర్లాబాద్ మండలం అంకొల్ క్యాంప్ వద్ద భారీ వరద నీరుతో వాగు పొంగి పొర్లుతుంది . మరి కొన్ని గంటలలో నిజామాబాద్ బోధన్ వెళ్ళే ప్రధాన రహదారి. పైకి రానున్న వరద నీరు అంకొల్. నెమలి మధ్య రాకపోకలు నిలిచిపోనున్నాయి. వర్ని మండలం వకీల్ ఫారం వద్ద వాగు పొంగి పొర్లతో రహదారిపై ప్రవహిచాడతొ వర్ని చందూర్ గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్ జన్మదిన వేడుకలు....



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పుట్టిన రోజు జరుకుంటున్న యువ నాయకుడు, అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు, దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ ఏజాస్ , మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ , అధ్యక్షులు మోహన్ నాయక్ , ర్యాల మల్లా రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరేశం , దోనకంటి వినోద్ లు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు గిరిరాజ్ కళాశాల విద్యార్థులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**
జాతీయస్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలమణి తెలిపారు. ఇటీవల అదిలాబాద్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా మహిళా జట్టు అగ్రస్థానంలో నిలిచి ఛాంపియన్షిప్ ట్రోఫీ ని కైవసం చేసుకుంది. ఇందులో భాగంగా అద్భుత ప్రతిభ కనబరిచిన మహిళా జట్టులో గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న జీ. శృతి, పురుషుల జట్టులో బిఎ సెకండ్ ఇయర్ చదువుతున్న కే. సాయికుమార్ రాష్ట్ర జట్టులో చోటు సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 2 వరకు మహారాష్ట్రలోని అమరావతిలో జరగనున్న 38వ సీనియర్ నేషనల్ బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
29-08-2025


# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాం

**పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉంది.. ప్రజలు ఆందోళన చెందవద్దు**

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని భరోసా కల్పించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమతమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, అవసరమైన చోట ప్రజలకు సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో చెరువులు, వాగులు తెగిపోయి రోడ్లు దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, భీంగల్, ఇందల్వాయి మండలాల్లోని కొండాపూర్, తూంపల్లి, గడ్కోల్, ముషీర్ నగర్, హొన్నాజీపేట్, వాడి, నడిమితండా, బెజ్జోరా, సిర్నాపల్లి గ్రామాలు వరద తాకిడికి గురయ్యాయని అన్నారు. పై ప్రాంతాలలో మూడు చెరువులు తెగిపోగా, సుమారు 12, 413 ఎకరాలలో ఇసుక మేటలు వేయడం, నీట మునగడం వల్ల పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. వరద నీటి ప్రవాహం తగ్గిన మీదట పూర్తి స్థాయిలో నష్టాన్ని అంచనా వేస్తామన్నారు. 13 చోట్ల పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయని, 29 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లకు నష్టం జరిగిందని అన్నారు. వర్షానికి ఒక నివాస గృహం పూర్తిగా కూలిపోయిందని, మరో ఆరు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. 60 కరెంటు స్తంభాలు, మరో 60 కండక్టర్లు పడిపోయాయని, కొన్ని చోట్ల వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు నీట మునిగాయని కలెక్టర్ వెల్లడించారు. వరద ప్రవాహం వల్ల ఎనిమిది గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ధర్పల్లి మండలం వాడి గ్రామంలో ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాన్ని పంపడంతో పాటు, రూరల్ శాసన సభ్యులు భూపతి రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి తాను స్వయంగా గ్రామాన్ని సందర్శించి ముంపు పరిస్థితిని పర్యవేక్షించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం చందూర్, ధర్పల్లి, డిచ్పల్లి, నిజామాబాద్ రూరల్, జక్రాన్పల్లి మండలాల్లో 7 పునరావాస కేంద్రాలను నెలకొల్పి, అవసరమైన ఆహార పదార్థాలు, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించామని, 164 కుటుంబాలకు చెందిన 358 మంది ఈ శిబిరాలలో ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. జిల్లలో ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించలేదని, వరద నీటిలో చిక్కుకుపోయిన 17 మందిని సురక్షితంగా కాపాడడం జరిగిందని తెలిపారు. కప్పలవాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో భీంగల్ ఎక్సైజ్ కార్యాలయంలో చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక శాఖ బృందం రెస్క్యూ చేసిందని అన్నారు. బెజ్జోర వద్ద ఆటోలో వెళ్తున్న ఆరుగురిని జేసీబీ సహాయంతో కాపాడడం జరిగిందని, ఇందల్వాయి మండల దోన్కల్ లో ఫాంహౌస్ లో చిక్కుకుపోయిన వ్యక్తిని, ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద 8 మందిని కాపాడడం జరిగిందని వివరించారు. కామారెడ్డి – రామాయంపేట మధ్య హైదరాబాద్ కు వెళ్ళే మార్గంలో వరద నీటి ప్రవాహం వల్ల వాహనాలు ముందుకు వెళ్ళే పరిస్థితి లేక ట్రాఫిక్ స్తంభించిపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్, ముప్కాల్, బాల్కొండ ప్రాంతాల వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలిపి నిరీక్షిస్తున్న లారీల డ్రైవర్లకు 600 వరకు ఫుడ్ ప్యాకెట్లను ఉచితంగా అందజేశామని కలెక్టర్ తెలిపారు. కాగా, మరో 48 గంటల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, కుంటల వద్దకు వెళ్లవద్దని హితవు పలికారు. ముఖ్యంగా చేపలు పట్టే వారు, ఈత సరదా కోసం పిల్లలు, యువత చెరువులు, వాగులోకి దిగకూడదని సూచించారు.

# జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల పరమపదించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో వారి స్వగృహంలో జైపాల్ రెడ్డి ని వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ సెక్రటరీ గజ్జి భాస్కర్. అనంతరం రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

# మంజీరా బ్రిడ్జి వరద పరిస్థితులను పరిశీలించిన కాసుల, పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరదనీరు చేరుతోంది. 24 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలేయడంతో బాన్సువాడ మండల శివారులోని మంజీరా బ్రిడ్జి లెవెల్లో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ పరిస్థితులను రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గురువారం పరిశీలించారు. బాన్సువాడ పట్టణంలో అకాల వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు, కల్కి చెరువు వరద పరిస్థితులను అధికారులతో సమీక్షించారు. వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, నాయకులు ఎజాజ్, రవీందర్, గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, గంగాధర్.

# విఘ్నేశ్వరుని పూజాలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్..

**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

వి.ఎం.రంగా యూత్ వినాయక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కెపిహెచ్ బి కాలనీ టెంపుల్ బస్టాండ్ వద్ద వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరై, గణనాయకుడి ఆశీర్వాదాలను పొందారు.

పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ గారిని శాలువాతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం మన సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే పవిత్రమైన ఉత్సవం అని, ప్రతి ఇంటిలో ఐకమత్యం, శుభం, శాంతి నింపాలని గణనాయకుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు తధితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో వరద ప్రాంతాల పరిశీలన

**ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు**



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ**

గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలు నీట మునిగిపోయాయి. రహదారులపై వర్షపు నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ లిలికాసుల బాలరాజులిలి గురువారం పరిశీలించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ లిలిజంగం గంగాధర్‌లిలి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఇంజినీర్లు ఆయనతో ఉన్నారు. ఎస్‌బీఐ సమీపం, హోండా షోరూమ్ పరిసరాలు, సాయి కృపా నగర్, కల్కి చెరువు కట్టను పరిశీలించారు. వెంటనే పంపింగ్ మిషన్లు, డ్రైనేజీ మార్గాల ద్వారా నీరు తొలగించాలని ఆదేశాలు, వర్షాల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం, మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తామని హామీ. సాయి కృపా నగర్‌లో ప్రజలు రహదారుల దెబ్బతినడం, కాలువలు మూసుకుపోవడం, వర్షపు నీరు ఇళ్లలోకి చేరడం వంటి సమస్యలను వివరించగా, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు కాసుల బాలరాజు సూచించారు.

# గణపతి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన పాల్గొన్న రాజేశ్వర్ రావు

**ముఖ్య అతిథిగా ఏంపి ఈటెల రాజేందర్..**



**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు వారి స్వగృహంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి క్యాంప్ కార్యాలయంలో వినాయకుని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం వద్ద ప్రతిష్టించిన విఘ్నేశ్వరుని స్వర్ణోత్సవ పూజ వేడుకల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో భజరంగ్ దళ్ వినాయక మండపం, టీం జూనియర్ భజరంగ్ దళ్ మండపం, వద్దేపల్లి ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతిష్టించిన మట్టి వినాయకుడు, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిరోజ్‌గూడా మండపం, బోయిన్‌పల్లి పప్పు పటేల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన హనుమాన్ యువసేన గణేష్ మండపాలను సందర్శించి స్వామిని దర్శించుకు న్నారు. ఈ వద్దే పల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "వినాయక చవితి పర్వదినం మన సాంప్రదాయాలకు ప్రతీక. విఘ్నేశ్వరుడు సమాజంలో ఉన్న ప్రతి విఘ్నాన్ని తొలగించి అందరికీ సుఖశాంతులు ప్రసాదించాలి. ఐక్యత, సామరస్యానికి వినాయక ఉత్సవాలు దోహదపడతాయి" అని పేర్కొన్నారు.
బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన బండి రమేష్

**కార్యక్రమంలో పాల్గొన్న జీవిఆర్, గంధం రాజు**



**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన రాసమల్ల అనసూయ(69) వైఫ్/ఆఫ్ రాసమల్ల కొమ్మలు, అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లోచేరడం జరిగింది. వారికి స్టంట్ ఐ వి ఎల్ బెలూన్ సర్జరీ చేయాలని సూచించడం తో వారి కుమారుడు రాజేందర్ కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిది కి దరఖాస్తు చేయించడం జరిగింది. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ ఓ సి ద్వారా 4లక్షల రూపాయలు మంజూర్ చేయించడం జరిగింది.. మంజూరైన ఎల్ ఓ సి లెటర్ ని కూకట్ పల్లి హేమ దుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడికి అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య,కొప్పిశెట్టి దినేష్ , సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు,ఆకారం అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుమారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు...
మనుమలు, మనమరాలుతో గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు...

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భారీ వర్షాలపై ఏనుగు రవీందర్ రెడ్డి హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వాగులు, వంతెనలు, చెరువుల వద్దకు వెళ్లవద్దు, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి, కరెంట్ స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలి, చిన్న పిల్లలను ఇళ్లలోనే ఉంచి బయటకు వెళ్లనీయొద్దు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరదనీరు వస్తున్నందున మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం..సీఐ నర్సింహ రాజు..**

**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**



బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సీఐ నర్సింహ రాజు తెలిపారు. సీఐ నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం, బిక్షాటన చేస్తూ జీవనం సాగించుకొనే వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. మృతుడి ఒంటిపై నల్లటి ప్యాంటు, నీలి రంగు షర్ట్ ధరించి, సుమారు 45నుంచి 50ఏళ్ల వయస్సుగల వ్యక్తిగా నిర్ధారించారు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు...

# విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**



వినాయక చవితి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఆయన మనములు ఐరా, క్రిషై తో కలిసి వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో.. విద్యార్థులు చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు...

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# పాలకుల పాపం.. గ్రంథాలయానికి శాపం..!

**శిథిలావస్థలో చిన్న గూడూరు గ్రంథాలయం**

**పట్టించుకొని నాటి.. నేటి పాలకులు**

**శిథిల వ్యవస్థలో ఉన్న దాశరథి గ్రంథాలయాన్ని తెలంగాణ జాగృతి కవిత ఆదేశాల మేరకు సదర్శించిన తెలంగాణ జాగృతి మహబుబాబాద్ జిల్లా నాయకులు గంధసిరి వేణు**



టైమ్స్ ఆఫ్ వార్త - మహుబుబాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు తెలంగాణ జాగృతి అధికారి ప్రతినిధి నల్లమాస శ్రీకాంత్ గౌడ్ సూచన మేరకు జాగృతి బృందం చిన్నగూడూరు మండలానికి రావడం జరిగింది. మహుబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం కేంద్రానికి చెందిన దాశరథి కృష్ణమా చార్యులు రంగాచార్యులు జంట కవులుగా చిన్న గూడూరు గ్రామంలో కవులు జన్మించడం జరిగింది దాశరథి కృష్ణమా చార్యులు రంగాచార్యులు జంట కవుల విగ్రహాల ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అదేవిధంగా దాశరథీ పేరు మిద గ్రంథాలయం కూడా 15సం క్రితం పాత గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది గ్రామంలో ఉన్నా యువత రాజకీయా నాయకులు ఉద్యమ కారులు అందరూ కలిసి గత 15సం క్రితం స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది అది శీతల వ్యవస్థలో ఉన్నదని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షరాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు మహబూ బాబాద్ జిల్లా నాయకులు గంధసిరి వేణు చిన్న గూడూరు గ్రామంలో ఉన్న దాశరథి గ్రంధాలయాన్ని సందర్శించడం జరిగింది వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన కవులు ఈ గ్రామములో పుట్టడం ఒక అదృష్టంగా భావించాలని, నా తెలంగాణ కోటి రతనాల వీణ .అని ప్రపంచానికే చాటి చెప్పిన మహా కవి దాశరథి అతని పేరు మీద దాశరథి గ్రంథాలయాన్ని గత 15 సంవత్సరాల కింద స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకుంటే గత పది సంవత్సరాలలో ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు కావున కవిత దృష్టికి తీసుకుపోతే వెంటనే దానిని సందర్శిం చమని ఆదేశాల మేరకు గురువారం రోజున రావడం జరిగింది ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితుల మీద దాశరథి గ్రంథాలయం విన్నపించుకొని నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా జాగృతి కవిత జాగృతి తరఫున ప్రయత్నం చేస్తామని వేణు మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి బృందం, గ్రామ పెద్దలు రామ్మడు గు బ్రహ్మం , చిత్తారి సోమన్న,గాడిపెల్లి సత్యానా రాయణ, అనీల్,జీవన్ పిల్లి శ్రీరాములు, గంగరబో యిన,యాదగిరి, వీరప్పయ్య, భాస్కర్ జంపాల సోమన్న, తథీతరులు పాల్గొన్నారు.



## పాపమ్మ బస్తీలో సమస్య లపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మ కాలనీ లో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగి సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకు రాగా కార్పొరేటర్ పాపమ్మ బస్తీలో పర్యటించి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ క్లియర్ గా ఉండి కూడా నీరు రోడ్డు పైకి పొంగి ప్రవహిస్తోందని, ఎక్కడైతే పొంగుతుందో ఆ మ్యాన్ హెూల్ నుండి ముందు మ్యాన్ హెూల్ మధ్యలో పైప్ లైన్ డ్యామేజ్ అయ్యి ఉండవచ్చు కాబట్టి వెంటనే మరమ్మతు పనులు మొదలుపెట్టి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తునందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలతో ఎటువంటి ఇబ్బందులు కలిగిన, (ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జీహెచ్ఏం సి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పాపమ్మ, రాంచందర్, వేలు, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు...

## ముసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో మారయ్య



టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

నాగారం మండలంలోని అన్ని గ్రామాలలో ముసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీవో కే మారయ్య తెలిపారు. గురువారం గ్రామ పంచాయతీలో ఓటర్ జాబితాను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వార్డు మరియు సర్పంచ్ ఎలక్షన్లకు సంబంధించిన ముసయిదా జాబితాను అన్ని గ్రామాలలో ప్రచురించడం జరిగింది జాబితాలో వార్డులో ఏమైనా తప్పులు ఉన్నా గ్రామంలోని పంచాయతీ కార్యాలయాలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలకోట చెరువును పరిశీలించిన ఆర్ఐ మైథిలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలు గ్రామాల్లో చెరువులు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి,గురువారం మండల పరిధిలోని కలకోట గ్రామంను మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి సందర్శించారు,రాళ్లవాగు పొంగిపొరడంతో చుట్టూ పక్కల గ్రామాల ప్రజల రాకపోకలు నిలిపివేస్తూ స్థానిక పంచాయతీ కార్యదర్శి సహాయం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను అడ్డుగా ఏర్పాటు చేశారు,అదేవిధంగా కలకోట గ్రామంలో ఉన్న చెరువుకి వరద ప్రభావం ఎక్కువుగా ఉండి అలుగుపడడంతో స్థానిక మత్స్యకారులతో కలిసి చెరువును సందర్శించారు. అనంతరం ,తూటికుంట్ల గ్రామాలను సందర్శించి తగు సలహాలు సూచనలు తెలిపారు,గ్రామ ప్రజలు వరదలు రావడంతో రాకపోకలు సాగించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వరదలు వస్తున్న రోడ్డుకు పంచాయతీ ట్రాక్టర్లను అడ్డుగా ఏర్పాటు చేశారు,వరదల ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని,అధికారుల సూచనలు పాటించి సహకరించాలని కోరారు..

## భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహసీల్దార్ ఆర్ రమాదేవి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ ఆర్ రమాదేవి, పేర్కొన్నారు గురువారం చిన్న బీరువల్లి, పెద్ద బీరవల్లి, తోపాటు పలు గ్రామాల్లో పొంగుతున్న వాగులను ఆమె రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలపడం జరిగిందనీ.కావున మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళరాదని తెలిపారు,వ్యవసాయ పనులకు గాని,చేపలు పట్టుటకు గానీ,పశువులు, గొర్రెలను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని,పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లలో వారిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, వాగులు పరివాహక ప్రాంతాలైన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా సమస్యాత్మకంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి ప్రమాద హెచ్చరికలను తెలియజేస్తూ పోలీసు సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని వాగులు వద్ద రోడ్లపై నీరు ప్రవహించే కల్వర్టు వద్ద రోడ్డుకి అడ్డుగా పంచాయతీ ట్రాక్టర్లను ట్రక్కులను ఏర్పాటు చేసి ప్రజలు అటువైపు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి, పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక నిమజ్జన ఏర్పాట్లను వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో స్థల పరిశీలన**

**వర్షాకాలం.. నీటి వనారులు నింపే సమయం.. ప్రమాదాలు తెచ్చే సమయం**

**చిన్న నీటి పారుల శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలతో చెరువులు కుంటలు కాలువల పరిరక్షణ కోసం సమన్వయంతో పనిచేయాలి**

**అధికారులకు హితవు పలికిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రతినిధి ఖాజా భాయి



వర్షాకాలంలో కురిసే వర్షాలతో భూగర్భ జలాలు వృద్ధి చెందడం కోసం చిన్న నీటి పారుదల శాఖ అధికారులు వారి సిబ్బందితో వారి ప్రాంతాలలో కలిగివున్న కుంటలు చెరువులు కాలువలను కాపాడేందుకు రెవెన్యూ పోలీస్ ఇతర శాఖల అధికారుల తో సమన్వయం పరుచుకుంటూ రైతుల పొలాల కు నష్టం కలగకుండా, ప్రజలు వారి ప్రాణాలు చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హితవు పలికారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తన నియోజకవర్గంలోని వినాయక నిమజ్జన సందర్భంగా చేపట్టే ఏర్పాట్లపై, రెవిన్యూ, చిన్ని నీటి పారుదల శాఖ అధికారులు, ఆర్అండ్ బి అధికారులు, పంచాయతీరాజ్, పోలీస్ మున్సిపల్, విద్యుత్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తన నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే వినాయక నిమజ్జనం కోసం చేపట్టి ఏర్పాటులలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేగాక భువనగిరి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు పట్టణ శివారులోని పెద్ద చెరువులో చేపట్టే ఏర్పాట్లపై అధికారులతో స్థల పరిశీలన చేపట్టి సూచనలు ఇచ్చారు. తగనంతరం సంబంధిత అధికారులతో కలిసి భువనగిరి చిట్యాల రహదారి మధ్య నగిరెడ్డిపల్లి గ్రామ శివారులో కలిగివున్న ప్రధాన రహదారిపై గత 48 ఘటనగా ఉధృతంగా నీటి ప్రవాహానికి రాకపోకలు నిలిచిపోయాయని ఆయన అన్నారు. నాగిరెడ్డిపల్లి రహదారి పై భాగాన బల్లెపల్లి పెద్ద చెరువు నమాజ్ పల్లి చెరువులతో పాటు శోకం కుంట, కొత్త బావికుంట, బుగ్గలకుంట, తీనం చెరువు, అధిరోని చెరువు, అనాజపురం చెరువులనుండి భారీ ఎత్తున అలుగులు పారడం, అందుకు తోడు మూసి ప్రవాహం తోడు కావడంతో భారీ వరద బీభత్సం సృష్టించడంతో రోడ్డుపై సుమారు నాలుగు ఐదు అడుగుల ఎత్తులో నీటి ప్రవాహం జరిగిందని, ఆ గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ గోపాల్ రోడ్డు దాటుతుండగా తృటిలో తన ప్రాణాలను కాపాడుకున్నాడని నాగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ స్వామి తెలిపారు. చిన్న నీటిపారుదల శాఖ అధికారులు ఈ చెరువులు కుంటల నో ఎప్పుడైనా పరిశీలించారా, భారీ వర్షాలు కురిస్తే వరద ప్రవాహం ఎటు పోతుంది? ఎటువంటి చర్యలు చేపట్టాలనే వాటిపై సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారా అని సంబంధిత అధికారులతో ప్రశ్నించారు. ప్రతి వర్షాకాలంలో తూఫాన్ లతో కూడిన భారీ వర్షాలు కొరిసిన పుడల్లా ఎటువంటి ప్రమాదాలు చేసుకుంటున్న ఆర్ఎంపీ అధికారులు ఎందుకు వంతెనలను నిర్మించలేదని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉండగా జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ తో మాట్లాడుతూ ఈ రోడ్డు తమ ఆధీనంలో ఉందా, లేకపోతే రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ అప్పగిస్తే తాము వంతెన నిర్మాణం కోసం చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంటా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి, లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ డి వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్న నీటిపారుదల శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి నియోజకవర్గం పరిధిలో కలిగి ఉన్న చెరువులు, కుంటలు, కాలువలు, రెగ్యులేటర్లు, తూముల సుస్థిరత పై చిన్న నీటిపారుదల శాఖ అధికారులు ఐ ఏం డి అధికారుల సూచనల మేరకు వర్షాకాలం ప్రారంభం కన్నా ముందే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. తెలంగాణలో గొలుసు కుంటల ఉండటంతో పైచెరుల నుండి వచ్చే నీరు కింది చెరువులలో చేరటంతో వాటి పరిరక్షణ పై అధికారులు నిరంతరం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల తో చెరువులు కుంటలు తెగేస్తాయిలో చేరుకున్న నీటిని ముందస్తుగా అధికారులు గమనించి పటిష్టమైన చర్యలు చేపడితేనే ప్రమాదాలు తప్పుతాయని సూచించారు. సంబంధిత అధికారులు రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, ఆరోగ్యశాఖ తో సమన్వయంగా పనిచేసేందుకు కృషి చేయాలని కోరారు. కీలకమైన, ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి 24 గంటలు పనిచేసే బృందాలను ఏర్పాటు చేసుకోవడమే గాక దుర్ఘటనలు జరిగే ప్రదేశాలను ముందుగా గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.



## గ్రామ పంచాయతీ నూతన ఓటర్ల జాబితా విడుదల


**ఎంపీడీఓ రూరావత్ రమాదేవి**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు 2025ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం గురువారం మండలములోని 22 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో,మండల పరిషత్ కార్యాలయం వద్ద వార్డులా వారీగా నూతన ఓటర్ల ఫోటో జాబితా ముసాయిదా,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను ఎంపీడీఓ రూరావత్ రమాదేవి ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు,ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యర్యములో గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుల నందు ప్రచురించారు,ప్రచురణ చేసిన ఫోటో ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలపై గ్రామ ప్రజలకు ఏ విధమైన అభ్యంతరములు ఉన్నట్లయితే ఆగస్టు 30,2025 లోపు సంబంధిత గ్రామ పంచాయతీల కార్యదర్శులకు లిఖిత పూర్వకముగా తెలియజేయాలని ఎంపీడీవో రమాదేవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి,కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

వరుణదేవుడు కరుణించి గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు చెరువులు, నిండి జలకలను సంతరించుకు న్నాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామ చెరువు అలుగు పారుతుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మకు సారే చీర సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రత్యేక ప్రతినిధి.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999